సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
సోమవారం,27 జనవరి 2025



# సామర్లకోట మార్కెట్లో జోరుగా చేపలు, మాంసం విక్రయాలు



**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** వ్యాపారస్తులు బహిరంగంగా మార్కెట్లో చేపలు మాంసం విక్రయాలు చేపడుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోలేదని వదంతులు సామర్లకోటలో ఆదివారం వ్యాపించి సామర్లకోట పట్నంలో బహిరంగనే కోడు మాంసం చేపలు విక్రయాలు జోరుగా సాగే దాంతో ఆదివారం మధ్యాహ్నం ప్రతి ఇంట్లోనూ చేపలు మాంసాలు జోరుగా భుజించారు. మున్సిపల్ అధికారులకు పలు ఫిర్యాదులు వెళ్లడంతో ఆదివారం సాయంత్రం మున్సిపల్ అధికారులు స్పందించి మున్సిపల్ కమిషనర్ ఏ శ్రీవిద్య ఆదేశాల మేరకు సానిటరీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ తన బృందంతో దాడులు చేపట్టారు. చేపలు,మాంసం విక్రయాలపై మున్సిపల్ అధికారులు దాడులు సామర్లకోట పట్టణ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా మాంసం,చేపలు వంటి విక్రయాలు చేపట్టిన వ్యాపారాలపై ఆదివారం సాయంత్రం మున్సిపల్ అధికారులు దాడులు చేపట్టారు.గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని పట్టణ పరిధిలో ఎటువంటి జంతు వధ మరియు చేపలు,మాంసం,పీతలు రొయ్యలు విక్రయాలు చేపట్టకూడదని మున్సిపల్ కమీషనర్ హెచ్చరికలు జారీ చేసిన విషయం విదితమే.కాగా మున్సిపల్ కార్యాలయం వారు ఇచ్చిన ఆదేశాలను వ్యాపారస్తులు బేఖాతరు చేస్తూ యధావిధిగా పట్టణంలో అమ్మకాలను చేపట్టడం జరిగింది.దీంతో మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ సిబ్బంది పట్టణ పరిధిలోని వ్యాపార దుకాణాలపై దాడులు నిర్వహించి పెద్ద ఎత్తున చేపలు,మాంసం,రొయ్యలను స్వాదీనం చేసుకుని మున్సిపల్ కార్యాలయానికి తరలించారు.దాడులలో స్వాదీనం చేసుకున్న పలు చేపలు,మాంసాన్ని పెనాయిల్ జల్లి,డంపింగ్ యార్డ్ లో పూడ్చడం జరుగుతుందని శానిటరీ ఎస్. ఐ రాజశేఖర్ తెలిపారు.

# 27న విశాఖలో పర్యాటకరంగ అభివృద్ధిపై రీజనల్ ఇన్వెస్ట్ మీట్

- రూ.178 కోట్లతో అఖండ గోదావరి,గండికోట ప్రాజెక్టులు
- హేవలాక్ బ్రిడ్జి ఆధునికీకరణ,రెస్టారెంట్లు, టూరిజం స్పాట్‌గా బ్రిడ్జిలంక
- టెంపుల్ టూరిజం,ఎకో టూరిజం,కల్చరల్ టూరిజం, వెల్‌నెస్ టూరిజంలతో సర్క్యూట్
- టూరిజం కు పరిశ్రమ హెూదా కల్పిస్తూ త్వరలో టూరిజం పాలసీ
- ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో పర్యాటక ప్రాజెక్టుల అభివృద్ధి
- వియత్నాం, కెనడా, ఆస్ట్రేలియా దేశాల నుంచి పెట్టుబడులకు ఆస్కారం
- త్వరలోనే యూనిఫామ్‌గా సినిమా పాలసీ తెస్తాం
- పాత్రికేయుల సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** పర్యాటక రంగ అభివృద్ధిపై ఈ నెల 27వ తేదిన విశాఖపట్నంలో రీజనల్ ఇన్వెస్ట్ మీట్ ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు. ఉత్తరాంధ్ర జిల్లాలో పర్యాటక ప్రాజెక్టులు చేపట్టేందుకుఈమీట్‌కి పెట్టుబడి దారులను ఆహ్వానిస్తున్నామని ఆయన తెలిపారు.ఆదివారం ఉదయం స్థానిక ఆర్‌అండ్‌బి గెస్ట్‌హౌస్‌లో ఆయన పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈసందర్భంగా మంత్రి దుర్గేష్ మాట్లాడుతూ సుమారు 150 మంది ఇన్వెస్టర్లుకు హాజరు కానున్నారని తెలిపారు. ముందుగా ఆయా నియోజక వర్గాల్లో పర్యాటక ప్రాజెక్టుల గురించి ఎమ్మెల్యేలతో సమావేశమై,వారి సూచనలను పరిగణనలోకి తీసుకుని ఆతర్వాత పెట్టుబడిదారులతో ముఖాముఖీ సమావేశం అవుతామని ఆయన చెప్పారు. ఇందులో కనీసం15 మందితో ఈమీట్‌లో ఎంఓయు కుదురుతుందని భావిస్తున్నట్లు ఆయన సూచించారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక రంగంలో ఎలాంటి అభివృద్ధి లేదని, కూటమి ప్రభుత్వం వచ్చాక దీనిపై దృష్టి పెట్టిందని ఆయన చెప్పారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పర్యాటక రంగాన్ని మరింత అభివృద్ధి చేసే దిశగా అడుగులు వేస్తున్నారు. టెంపుల్ టూరిజం, ఎకో టూరిజం, వెల్ నెస్ టూరిజం, కల్చరల్ టూరిజంలను కలిపి సర్క్యూట్‌గా ఏర్పాటుచేసి అభివృద్ధి చేయనున్నట్లు ఆయన చెప్పారు. అటవీ మంత్రిత్వ శాఖ చూస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, దేవదాయ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, తాను కల్సి ఏర్పాటైన కేబినెట్ సబ్ కమిటీ దీని గురించి చర్చించి,ఒక సమగ్రమైన టూరిజం పాలసీని తీసుకురానున్నట్లు మంత్రి దుర్గేష్ చెప్పారు.అఖండ గోదావరి, గండికోట ప్రాజెక్టులకు రూ.177 కోట్లతో అభివృద్ధి చేయనున్నట్లు మంత్రి దుర్గేష్ చెప్పారు. కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ని ఢిల్లీలో కల్సి పర్యాటక ప్రాజెక్టుల గురించి వివరించామని, అలాగే బెంగుళూరులో జరిగిన వివిధ రాష్ట్రాల టూరిజం మంత్రుల సమావేశంలో కూడా ప్రస్తావించామని ఆయన గుర్తుచేశారు. 178కోట్ల ప్రాజెక్టులో భాగంగా 98కోట్ల రూపాయలతో అఖండ గోదావరి ప్రాజెక్టు ఉంటుందని, మిగిలిన నిధులు కడప జిల్లా గండికోట ప్రాజెక్ట్ చేపడతారని ఆయన తెలిపారు. అఖండ గోదావరి ప్రాజెక్ట్‌లో భాగంగా హేవలాక్ బ్రిడ్జి అభివృద్ధి, ఘాట్‌ల అభివృద్ధి,ఉన్నాయని ఆయనతెలిపారు. 2. 7కిలో మీటర్ల నిడివిగల హేవలాక్ బ్రిడ్జి 48అడుగుల వెడల్పుతో 52స్థంబాలు ఉన్నాయని, 18వ స్థంభం నుంచి వివిధ అభివృద్ధి పనులు ప్రతిపాదించగా అనుమంతి లభించిందని మంత్రి దుర్గేష్ వివరించారు. రెస్టారెంట్లు, వంటివి అభివృద్ధి చేసి, బ్రిడ్జిని అనుకుని ఉన్న బ్రిడ్జి లంకను టూరిజం స్పాట్ గా చేయాలన్నదే ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. బోటింగ్ కూడా ఏర్పాటుచేసి, అన్ని ఘాట్ లను చూస్తూ నదీ విహారం ఉండేలా కూడా చేయనున్నట్లు ఆయన సూచించారు. గోదావరి జలాల శుభ్రం చేయడం కూడా ఇందులో భాగమని ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ప్రజలు కూడా గోదావరిని కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, అప్పుడే ఫలితం కన్పిస్తోందని ఆయన అభిప్రాయ పడ్డారు.అన్నవరం టెంపుల్ అభివృద్ధికి రూ 25కోట్ల తో టెండర్ల ప్రక్రియను జరుగుతోందని మంత్రి దుర్గేష్ చెప్పారు.పర్యాటక రంగం అభివృద్ధిలో భాగంగా అహెూబిలం, నాగార్జున సాగర్ లను ఒక్కొక్క ప్రాజెక్ట్‌కు రు.25కోట్లతో అభివృద్ధి చేయడానికి ప్రతిపాదించినట్లు ఆయన తెలిపారు. త్వరలో రు.100కోట్లతో సూర్య లంకను పర్యాకంగా అభివృద్ధి చేస్తామన్నారు. టూరిజంలో పెట్టుబడి పెట్టేందుకు వీలుగా దీనికి పరిశ్రమ హెూదా కల్పించి రాయితీలను అందించాలని ప్రభుత్వం యోచిస్తోందని ఆయన చెప్పారు. ఆదిశగా 2025–29 కొత్త టూరిజం పాలసీ కూడా రాబోతోందని ఆయన తెలిపారు. పర్యాటకరంగం అభివృద్ధికోసం పబ్లిక్, ప్రైవేట్, ప్రజల భాగస్వామ్యంతో ముందుకు వెళుతున్నట్లు ఆయన చెప్పారు. రాబోయే రోజుల్లో మారేడుమిల్లి ప్రాంతాన్ని పర్యాటక రంగంలో అభివృద్ధి చేస్తామని,భద్రత ప్రమాణాలను మరింత మెరుగుపరచడం ద్వారా పాపికొండలు విహారయాత్ర మరింత సాఫీగా సాగేలా చూస్తామని ఆయన చెప్పారు. రాబోయే ఐదేళ్లలో పర్యాటక రంగాన్ని అగ్రగామిగా తీసుకెళ్లే దిశగా అమరావతి రివర్ ఫ్రంట్ అంత పర్యాటక ప్రాజెక్టుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు సానుకూలంగా ఉన్నారని మంత్రి దుర్గేష్ తెలిపారు.వియత్నాం, కెనడా, ఆస్ట్రేలియా దేశాలనుంచి పర్యాటకరంగంలో పెట్టుబడులకు ముందుకు వస్తున్నారని ఆయన తెలిపారు. అలాగే తాజ్, ఒబెరాయ్ ఐఆర్సిటిసి సంస్థలు ముందుకు వస్తున్నాయని మంత్రి దుర్గేష్ చెప్పారు.ఇందులో ఒబెరాయ్ సంస్థ 5ప్రాజెక్టులకు సంసిద్ధత వ్యక్తం చేస్తూ, ఒప్పందం చేసుకుందని తెలిపారు. ఇక సినిమా రంగానికి సంబంధించి తరచూ రేట్లకు సంబంధించి జీవోలు ఇవ్వడం,కొందరు కోర్టుకి వెళ్లడం వంటి నేపథ్యంలో ప్రభుత్వం యోనిఫామ్‌గా ఒక పాలసీ తీసుకు రావాలని భావిస్తోందని త్వరలోనే ఇది కార్యరూపం దాలుస్తుందని మంత్రి దుర్గేష్ చెప్పారు. అలాగే నిర్మాతల మండలి, మా అసోసియేషన్ ,టెక్నీషియన్స్ తో సమావేశం నిర్వహించి రాష్ట్రంలో సినిమా పరిశ్రమ అభివృద్ధికి సంబంధించి ఒక నిర్ణయం తీసుకుంటామని ఆయన చెప్పారు. శిక్షణ సంస్థలు, షూటింగులకు అనువైన ప్రదేశాల్లో పెట్టుబడులు వంటి విషయాలపై కూడా చర్చిస్తామన్నారు.

## వైద్య శిబిరాన్ని ప్రారంభించిన అదనపు జిల్లా జడ్జి ఎం.హరి నారాయణ



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** స్థానిక కోర్టులలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం రామచంద్రపురం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని గౌరవ 11వ అదనపు జిల్లా ఎం.హరి నారాయణ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు జడ్జితూ ప్రస్తుత పరిస్థితుల్లో చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు.న్యాయవాద వృత్తిలో మానసకంగా న్యాయవాదులు ఒడుదుడుకులకు లోనవు తున్న తరుణంలో ఈ వైద్య పరీక్షలు అవసరమన్నారు. జూనియర్ న్యాయవాదులు డ్రాఫ్టింగ్స్, ప్లీడింగ్స్ పట్ల శ్రద్ధ చూపాలన్నారు. తొలుత బార్ అసోసియేషన్ వద్ద ఉపాధ్యక్షులు డి.ఎస్.ఎస్.శర్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. న్యాయమూర్తులతో పాటు 150 మంది న్యాయవాదులు, కోర్టు సిబ్బంది వైద్య పరీక్షలను చేయించుకున్నారు. రాజమండ్రి కిమ్స్ (బొల్లినేని) హాస్పిటల్స్ సౌజన్యంతో ఈ వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు, జూనియర్ సివిల్ జడ్జ్ నిజామ్ శారద, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ, సాయిప్రసాద్ వాడ్రేవు, ఉపాధ్యక్షులు డి.ఎస్.ఎస్. శర్మ, పలివెల సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి చిన్నం వీరె్డ్డి, ఇనకోటి గంగాధర్, చక్రవర్తి, మహిళ న్యాయవాదుల ప్రతినిధి కే.సత్యవాణి, దుర్గాదేవి, జూనియర్స్ ప్రతినిధి పిల్లా ప్రుధ్వీ, వెలగల నరేంద్ర కుమార్ రెడ్డి, చెప్పాడ గోవిందా చార్యులు తదితర జూనియర్, సీనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి ఉత్సవాలపై సమీక్ష



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** పంచరామ క్షేత్రం సామర్లకోట కుమార రామ భీమేశ్వర స్వామి ఆలయంలో ఫిబ్రవరి నెల 24వ తేదీ నుండి మార్చి 1వ తేదీ వరకు నిర్వహించే మహాశివరాత్రి ఉత్సవాలపై పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదివారం అధికారులు ప్రజాప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఆలయ ఈవో బల్ల నీలకంఠం, ధర్మకర్తల మండలి మాజీ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, జనసేన జిల్లా అధ్యక్షుడు కు డా చైర్మన్ తుమ్మల బాబు ఆధ్వర్యంలో సమీక్ష చేశారు. శివరాత్రి భక్తులకు పూర్తిస్థాయిలో మంచి నీరు, అన్న ప్రసాదం, మౌలిక సదుపాయాలు కల్పనకు అధిక ప్రాధాన్యత కల్పించాలని ఎమ్మెల్యే చినరాజప్ప ఆదేశించారు. అనంతరం భక్తుల స్నానాలు కోసం నూతన బోర్వెల్ యూనిట్ సామర్లకోటలో భీమేశ్వర స్వామి దర్శనార్థం వచ్చే భక్తుల కోసం ఆలయ ప్రాంగణం వద్ద ఏర్పాటు చేసిన నూతన బోర్వెల్ యూనిట్ పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, కూడా చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు ప్రారంభించారు. సానిపల్లి కిషోర్ పద్మా దంపతుల ఆర్థిక సహకారంతో ఈవో నీలకంఠం ఆధ్వర్యంలో నిర్మించిన నూతన బోర్ వెల్ యూనిట్ ఆదివారం ప్రారంభించారు. కంటే జగదీష్ మోహన్, విత్తనాల వెంకటరమణ పాల్గొన్నారు.

## ఆదిత్య డిగ్రీ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ, మేజర్‌న్యూస్ :** ఆదిత్య డిగ్రీ కళాశాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు తెలిపారు.ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆదిత్య డిగ్రీ మరియు పీజీ కళాశాలల సెక్రటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి విచ్చేశారు.ఎన్‌ఎస్‌ఎస్, యూత్ రెడ్‌క్రాస్ వింగ్ వాలంటీర్లు గౌరవ వందనంతో స్వాగతం పలికారు. కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపకులు, విద్యార్థుల సమక్షంలో డాక్టర్ సుగుణా రెడ్డి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సుగుణా రెడ్డి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. క్రీడలలో రాణించిన వారిని, పద్మా అవార్డుల అందుకుంటున్న ప్రముఖ వ్యక్తులకు అభినందనలు తెలిపారు. ప్రతి పౌరుడు దేశభక్తితో మెలగాలని, యువత స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రను చదివి వారిని మార్గదర్శకంగా ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. భారతదేశం అన్ని రంగాలలో దూసుకుపోతుందని కృషి, పట్టుదల, క్రమశిక్షణతో విద్యార్థులు తమ లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ జాతీయ జెండా ఎప్పుడు రెపరెపలాడుతూ, ఆరోగ్య భారత్ ప్రపంచ దేశాలకు తలమానికంగా నిలవాలని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో అపారమైన పరిశోధనలు జరిగాయని, అటువంటి గొప్ప పరిశోధకులను, క్రమశిక్షణ కలిగిన విద్యార్థులను తయారుచేసిన ఘనత అధ్యాపకులదేనని,ఈ సందర్భంగా ఉపాధ్యాయులందరికీ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా పరిశోధన రంగంలో రాణిస్తున్న అధ్యాపకులు, ఉత్తమ సేవలు అందిస్తున్న అధ్యాపకేతర సిబ్బంది, ఎన్‌ఎస్‌ఎస్ లో ఉత్తమ ప్రతిభ కనపరిచిన వాలంటీర్లు సెక్రటరీ డాక్టర్ సుగుణా రెడ్డి, డైరెక్టర్ డాక్టర్ బిఈవిఎల్ నాయుడు చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాలను అందుకున్నారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ శ్రీమతి కె.కరుణ , శ్రీమతి డి.బ్యూలా, మహమ్మద్ షాహిద్దీన్, వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, నాగ శ్రీకాంత్, కళాశాల క్యాంపస్ ఇన్చార్జి ఎన్ మూర్తి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, గౌరీ ప్రియ, ఎం శ్రీనివాసరావు , సురేఖ మరియు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేడు సీతానగరం మండల స్థాయి "పిజిఆర్‌ఎస్"కు హాజరు కానున్న కలెక్టరు ప్రశాంతి



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ప్రతి సోమవారం నిర్వహించే జిల్లా, డివిజన్, మండల స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో భాగంగా సీతానగరం మండలం పరిధిలో నిర్వహించే కార్యక్రమము పాల్గొననున్నట్లు జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆదివారం ఒక ప్రక టనలో తెలియచేసారు. స్థానిక సీతానగరం ఎమ్ పిడివో కార్యాల యం నుంచి హాజరు కానున్నట్లు , అదే సమయంలో జిల్లా స్థాయి అధికారులు అందరూ సోమవారం యధావిధిగా కలక్టరేట్ నుంచే హాజరు కానున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. జిల్లా, డివిజన్ మండల స్థాయి పి జి ఆర్ ఎస్ కార్యక్రమానికి అందరూ జిల్లా, డివిజన్ ,మండల స్థాయి అధికారులు ఆయా ప్రధాన కేంద్రం నుంచి తప్పని సరిగా హాజరు కావాలని, ప్రజల నుంచి అర్జీలను స్వీకరించాలని ఆదేశించారు.

## మన రాజ్యాంగం సామాజిక, సహకార రాజ్యాంగం

- సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు



**రామచంద్రపురం,మేజర్‌న్యూస్ :** హసన్‌బాద గ్రామ సచివాలయంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్‌రావు ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరావు జండా ఆవిష్కరణ చేయగా, సర్పంచ్ మాట్లాడుతూ అందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, డా:బి.ఆర్.అంబేద్కర్ నిర్మాతగా ఏర్పడిన మన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగమని, మన రాజ్యాంగం ప్రజాస్వామ్యం,సమానత్వం,లౌకికతత్వాన్ని అనుసరిస్తుందని తెలిపారు. మన రాజ్యాంగం సామాజిక, సహకార రాజ్యాంగమని ఎందరో మహనీయులు అభినందించారని సర్పంచ్ తెలియజేసారు.రాజ్యాంగ స్ఫూర్తితో గ్రామపంచాయతీ, సచివాలయం, రెవిన్యూ,ఇతరసిబ్బంది, ప్రజాప్రతినిధులు కలిసిమెలసి ఒక కుటుంబ సభ్యుల వలే తగిన సూచనలు, సలహాలు చేసుకుంటూ గ్రామాభివృద్ధికి సహకరించాలని సర్పంచ్ కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రామాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని కొనియాడారు.ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ నీలం భవాని, వార్డ్ సభ్యులు గొల్ల పళ్ళపద్మరాజు, సి.హెచ్.పాండు, గ్రామ పెద్దలు చోడిశెట్టి వీరభద్రరావు,కాల్దారి సూర్యనారాయణ,సి.హెచ్.బాబులు, పంచాయితీ, రెవిన్యూ, సచివాలయం, అంగన్వాడీ, ఇతర సిబ్బంది, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# వాడవాడలా రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

- పిఠాపురంలో ఘనంగా 76వ గణతంత్ర వేడుకలు
- పాఠశాలలు, ప్రభుత్వ, పార్టీ కార్యాలయాల్లో జెండా ఆవిష్కరణ




**పిఠాపురం, మేజర్ న్యూస్ :** 76వ గణతంత్ర దినోత్సవం ( రాజ్యాంగ ఆమోద దినోత్సవం) సందర్భంగా వాడ వాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పాఠశాలలు, ప్రభుత్వ మరియు పార్టీ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. శ్రీనివాస్ తన కార్యాలయం వద్ద జాతీయ జెండా ఆవిష్కరించారు. పిఠాపురం పట్టణ స్థానిక వైఎస్‌ఆర్ సీపీ కార్యాలయంలో మాజీ ఎంపీ, పిఠాపురం నియోజకవర్గ వైయస్సార్ సిపి ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ పార్టీ శ్రేణుల మధ్య జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక జగ్గయ్య చెరువు పాఠశాలలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పాల్గొన్నారు. పిఠాపురం మండలం విరవాడ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన 250 అడుగుల మువ్వన్నెల జెండా ప్రదర్శన ఆకట్టుకుంది. వైఎస్‌ఆర్సిపి పార్టీ కార్యాలయం ముందు జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో... వంగా గీత విశ్వనాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో వైఎస్ జగన్ నాయకత్వంలో అంబేద్కర్ స్ఫూర్తితో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలు అందించామని, గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం దిశగా అడుగులు వేసిన ఏకైక ప్రభుత్వం గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అని, సచివాలయాలు మరియు వాలంటీర్ల ద్వారా ప్రతి పేదవాడు ఇంటి వద్దకే పాలనను అందించడం జరిగిందన్నారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు పరిచి, పరిరక్షించి ప్రజల హక్కులను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు గర్ల్స్ హై స్కూల్ లో జరిగిన జెండా వందనం వేడుక కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పిఠాపురం నియోజకవర్గ ఇన్చార్జ్ ఎస్ వి ఎస్ ఎన్ వర్మ పాల్గొని... ప్రతీ ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణకే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ .. ప్రజలందరికీ రాజ్యాంగ ఆమోద దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల్లో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పలువురు వక్తలు మాట్లాడుతూ ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన మన దేశ రాజ్యాంగ విశిష్టత, అమలు జరిగే విధాన పై విద్యార్థిని విద్యార్థులకు వివరించారు.ప్రతిఒక్కరు బాల్యం నుండే దేశంపట్ల భక్తి భావం పెంపొందించుకోవాలని ఆకాంక్షించారు.

## ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సామర్లకోట, మేజర్‌న్యూస్:** గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని సామర్లకోట మునిసిపల్ కార్యాలయంలో జాతీయ పతాకాన్ని కమీషనర్ ఏ.శ్రీవిద్య గారు ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఛైర్ పర్సన్ అరుణ వైస్ చైర్మన్స్ జాన్ మోజెస్ సుమిత్ర దేవి, కౌన్సిలర్లు మరియు మునిసిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కే చంద్రశేఖర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో కే హేమ మహేశ్వరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు సామర్లకోట పోలీస్ స్టేషన్లో సామర్లకోట సీఐ కృష్ణ భగవాన్ జాతీయ పతాక ఆవిష్కరించారు సామర్లకోట పట్టణ మరియు మండల కార్యాలయంలో ప్రభుత్వ అధికారులు జాతీయ పతాక ఆవిష్కరించి విద్యార్థులు స్వీట్లు పంచారు అదేవిధంగా పాఠశాల పరిధిలో 76వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట్ రామన్, ఎంపీపీ కుండ అన్నపూర్ణ, ఎంఈఓ పివి ప్రసాద్ రావు; తాసిల్దార్ కార్యాలయం వద్ద తాసిల్దార్ టి.రాజేశ్వరరావు; పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ ఎస్.రాము; మండలంలోని పంచాయతీల కార్యాలయాలు వద్ద సర్పంచులు, కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ముందుగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజాస్వామ్య, సార్వభౌమ దేశం యొక్క ఆకాంక్షలు, ఆదర్శాలను పొందుపరిచిన రోజు అని, మన స్వాతంత్ర్యం కోసం ధైర్యంగా పోరాడిన మన పూర్వీకుల త్యాగాలు, పోరాటాలను గుర్తు చేసుకునే రోజు అని తెలియజేసారు. స్వేచ్ఛా భారతావని నిర్మాణానికి సహకరించిన అసంఖ్యాక మహెూన్నత వీరులకు మనం కృతజ్ఞతలు తెలియజేసే రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పరిపాలనాధికారి వి.రామ స్వారూప్, మంత్రిత్వ సిబ్బంది మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## జగన్మోహిని కేశవస్వామి అన్నదాన పథకానికి విరాళం




**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ర్యాలీ జగన్మోహిని కేశవస్వామి నిత్యాన్నదాన పథకానికి ఆదివారం గుంటూరుకు చెందిన తనుబుద్దు జయరామిరెడ్డి, రాజేశ్వరి దంపతులు రూ.10,116లు విరాళంగా అందించారు. వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో స్వామివారి దర్శనం చేయించి స్వామి చరిత్ర గురించి వివరించారు. ఈవో భాగవతుల వెంకటరమణమూర్తి, సిబ్బంది దాతలకు ఆశీర్వచనం చేయించి, శ్రీ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు.

## అత్యంత వైభవంగా శ్రీ సత్యదేవుని రథోత్సవం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి సన్నిధిలో ఆదివారం శ్రీ స్వామివారి రథోత్సవ సేవ అత్యంత వైభవంగా నిర్వహించారు. వచ్చిన భక్తులు టికెట్ తీసుకుని స్వామివారి రథ సేవలో పాల్గొన్నారు. భక్తులు గ్రామస్తులు రథంతోపాటు రాజగోపురం చుట్టూ ప్రదక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ రథోత్సవ సేవలో ఆలయ వేద పండితులు, ఆలయ అర్చకులు, అర్చకులు, ఏఈఓ కొండలరావు, పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు, ఆలయ సూపరింటెంట్లు సుబ్రహ్మణ్యం, సతీష్, సూపరింటెంట్ ఐవి రామారావు, పిఆర్ఓ గణపతి, పెద్దింటి తలుపులయ్య, దేవస్థానం అధికారులు, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జాబిల్లి హాస్పటల్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో లింగాలపల్లిలో ఉచిత మెగా వైద్యశిబిరం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా ఎటపాక మండలం లింగాలపల్లి గ్రామంలో యంపిపి స్కూల్ ఆవరణలో ఆదివారం భద్రాచలం జాబిల్లి హాస్పిటల్ వారిచే పిల్లలకు, స్త్రీలకు ఉచిత మెగా వైద్యశిబిరంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్లు భార్గవి, భాను ప్రకాష్ మాట్లాడుతూ స్త్రీలు సంబంధించిన వ్యాదులను గురించి జాగ్రత్త వహించాలని అలాగే పిల్లలు గురించి వివరించారు. అనంతరం ఉదయం 9 గంటల సాయంత్రం వరకు 200 మందికి వైద్యం అందించారు. ఈ వైద్య శిబిరంలో 150 రోగులకు అవసరమైన రక్తం పరిక్షలకు చేసి మందులు ఉచితంగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్లు, వారి సిబ్బంది, రంభాల నాగేశ్వరరావు, చింటూ (ప్రశాంత్), మోల సతీష్, సోందె రమేష్, కనితి మధు, కందుల కిరణ్, నవనాసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# దేశాభివృద్ధిలో అందరూ భాగస్వాములు కావాలి







**– గణతంత్ర వేడుకల్లో ఐటీడీఏ పీవో సింహాచలం**

**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఎందరో మహనుభావులు త్యాగం చేసి దేశానికి స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని, గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆ మహనుభావులందరిని గుర్తు చేసుకుంటూ దేశం అభివృద్ధికి కృషి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 76వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని ఆదివారం మువ్వన్నెల జెండాను ప్రాజెక్ట్ అధికారి ఎగరవేయడం జరిగింది. అదేవిధంగా జెండా వందనంలో రంపచోడవరం శాసనసభ్యురాలు మిరియాల శిరీష దేవి, రంపచోడవరం సబ్ కలెక్టర్ కె.ఆర్.కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్టుఅధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పూర్తిస్థాయిలో అమల్లోకి రావడం జరిగిందని ఆయన తెలిపారు. భారతదేశంలో ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించే విధంగా రాజ్యాంగం అమలు జరుగుతుందని, అదేవిధంగా బడుగు బలహీనవర్గాల వారి కోసం రిజర్వేషన్లు రాజ్యాంగం ద్వారా అమలు జరుగుతున్నాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులకు ప్రత్యేక హక్కులు ఏర్పాటుచేసి గిరిజనుల అభివృద్ధి కొరకు ఐటీడీఏలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఐటీడీఏ ద్వారా అమలు చేయుచున్న అభివృద్ధి పనులు గురించి ప్రాజెక్ట్ అధికారి వివరించడం జరిగింది. వివిధ పాఠశాలలకు సంబంధించిన బాల బాలికలు నిర్వహించిన మార్చి ఫస్ట్ గౌరవ వందనాన్ని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్‌కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ,రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ స్వీకరించారు. ఏజెన్సీలో వివిధ కార్యాలయాలకు సంబంధించిన అధికారులకు, సిబ్బంది సుమారు 140 మందికి ప్రశంసా పత్రాలు రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష దేవి, ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలం, రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ, రంపచోడవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి సాయి ప్రశాంత్ అందజేయడం జరిగింది. అదేవిధంగా ఏజెన్సీలో వివిధ పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు మార్చ్ ఫాస్ట్‌కు 12 పాఠశాలలకు సంబంధించిన విద్యార్థులు పాల్గొనగా మొదటి బహుమతి ఇర్లపల్లి బాలికల ఆశ్రమ పాఠశాలకు, రెండో బహుమతి ముసురుమిల్లి పాఠశాలకు, మూడో బహుమతి గిరిజన సంక్షేమశాఖ ఆశ్రమ పాఠశాల బాలురకు రావడం జరిగింది. అదేవిధంగా వివిధ పాఠశాలలకు సంబంధించిన 17 స్కూల్‌లు కల్చరల్ ప్రోగ్రామ్స్ పాల్గొనగా మొదటి బహుమతి దామనపల్లి ఆశ్రమ పాఠశాలకు, రెండో బహుమతి రంపచోడవరం ఆశ్రమ పాఠశాల బాలురకు, మూడో బహుమతి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాల బాలురు ముసురుమిల్లి రావడం జరిగింది. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ ఎ.విజయశాంతి, ఏపీఓ జనరల్ డి.యస్.వి. రమణ, ఎంపీపీ బంధం శ్రీదేవి, జడ్పిటిసి సభ్యురాలు పండా వెంకటలక్ష్మి, వైస్ ఎంపీపీ కె. బాలకృష్ణ, ఎంపీటీసీలు ఉలవల లక్ష్మి, కొంచెం వంశీ,గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు, పిహెచ్ఓ చిట్టిబాబు, డిఎల్డిఓ కె.కోటేశ్వరరావు, తాసిల్దారులు పి.రామకృష్ణ,బాలాజీ, జిసిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరావు, సిడిపిఓ సంధ్యారాణి, డీఎడ్ కాలేజీ ప్రిన్సిపాల్ యం. చిన్ని బాబు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు చైతన్య,నాగరాజు,ఎస్ఓ టీ.మార్తమ్మ,ఎడియం అండ్ హెచ్ఓ జి.శిరీష, సహాయక గిరిజనసంక్షేమ శాఖ అధికారులు రామతులసి,కృష్ణమోహన్, గిరిజన సంక్షేమ శాఖ సూపరింటెంట్లు బి.కిషోర్,రమణ,పశుసంవర్ధకఅసిస్టెంట్ డైరెక్టర్ సూర్యనారాయణ, స్థానిక నాయకులు యం.విజయ భాస్కర్, అడబాల బాపిరాజు, మాజీ సర్పంచ్ వై.నిరంజనీ దేవి, అనంత మోహన్, డిప్యూటీ తాసిల్దారులు సత్యనారాయణ,జిలానీ,వివిధ పాఠశాలలకు సంబంధించిన ఉపాధ్యాయులు,విద్యార్థులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కాగా కళాశాల మైదానంలో ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.

**సబ్ కలెక్టర్ కార్యాలయంలో :** భారతమాత విముక్తి కోసం పోరాటం చేసి అసువులు బాపిన వారందరినీ ప్రతి భారతీయుడు ఎప్పుడూ గుర్తుపెట్టుకునే బాధ్యత మనందరిపై ఉందని రంపచోడవరం సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ పేర్కొన్నారు. ఆదివారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద 76వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సబ్ కలెక్టర్ కెఆర్ కల్పశ్రీ జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ భారతదేశం కొరకు అనేకమంది ప్రాణాలర్పించి మనకు స్వాతంత్రం తీసుకురావడం జరిగిందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ద్వారా బడుగు బలహీన వర్గాల వారి కోసం రిజర్వేషన్లు ఏర్పాటు చేయడం జరిగిందని, అదేవిధంగా ఈరిజర్వేషన్ ద్వారా బడుగు బలహీనవర్గాల వారికి రాజ్యాంగం ద్వారా కొన్ని హక్కులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటుచేసి అమలు అమలు జరుగుతున్నాయని అదేవిధంగా గిరిజన ప్రాంతంలోని గిరిజనులకు ప్రత్యేకమైన కొన్ని హక్కులు రాజ్యాంగం ద్వారా ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఏజెన్సీ ప్రాంతంలో పౌరులందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ కార్యాలయం పరిపాలనా అధికారిణి రమణి, తాసిల్దార్ రామకృష్ణ, బాలాజీ,డిప్యూటీ తాసిల్దారులు త్రిమూర్తులు, శ్రీధర్, జిలానీ, సత్యనారాయణ,సీనియర్ అసిస్టెంట్లు అలెగ్జాండర్,దాసు,చంటి పాల్గొన్నారు.

## ఏపీఎన్‌జివో కార్యాలయంలో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ఏపీఎన్‌జిజివోలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. రిపబ్లిక్‌డే సందర్భంగా ఏపిఎన్‌జివో కార్యాలయం నందు తూ.గో.జిల్లా ఏపిఎన్‌జిజివో సంఘ జిల్లా అధ్యక్షులు మరియు ఏపి జెఎసి చైర్మన్, గుద్దటి రామమోహనరావు జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వవలసిన జిపిఎఫ్, ఎపిజిఎల్ఐ, సరండరు లీవ్ బకాయిలు 22,000 కోట్లు వెంటనే విడుదల చేయాలని,అలాగే వెంటనే పిఆర్‌సి కమిటీనీ ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పేపకాయల వెంకటకృష్ణ, జిల్లా సహాధ్యక్షుడు మట్టపర్తి వెంకటేశ్వర రావు, జిల్లా ఉపాధ్యక్షులు పాలపర్తి మూర్తిబాబు, జిల్లా సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, స్టేట్ మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు వి.జయలక్ష్మి, జిల్లా మహిళా విభాగం కో-చైర్ పర్సన్ భారతి, జిల్లా మహిళా విభాగం కన్వీనర్ దేవి, కాకినాడ టౌన్ అధ్యక్షులు అరధాడి సత్తిరాజు,టౌన్ కార్యదర్శి వై.రామకృష్ణ మరియు కార్యవర్గ సభ్యులు మరియు కరప యూనిట్ అధ్యక్షులు చౌదరి మరియు వివిధ శాఖల ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేసినారు.

## రహదారి భద్రత పాటించి ప్రమాదాలు నివారించాలి



**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ప్రజలు, వాహన చోదకులు రహదారి భద్రతా నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు చాలా వరకు నివారించవచ్చునని రంపచోడవరం సిఐ రవికుమార్ సూచించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీసు ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు రోడ్డు భద్రతా మాసోత్సవాలులో భాగంగా రంపచోడవరంలో ఆదివారం పోలీసులు మోటారు బైక్ ర్యాలీ నిర్వహించారు. రంపచోడవరం సబ్ డివిజన్ డీఎస్పీ సాయి ప్రశాంత్ ఆదేశాలు మేరకు రంపచోడవరం సర్కిల్ సిఐ రవికుమార్, రంపచోడవరం ఎస్ఐ వెంకటరావు ఆధ్వర్యంలో రంపచోడవరం సర్కిల్ పరిధిలోని పోలీసులతో హెల్మెట్లు వినియోగం, దాని ప్రయోజనాలుపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రంపచోడవరంలోని అంబేద్కర్ సెంటర్ నుంచి భూపతి పాలెం ప్రాజెక్టు వరకు, తిరిగి పందిరి మామిడి జంక్షన్ వరకు పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక సిఐ రవికుమార్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతంలో ప్రజలు, వాహనాల సిబ్బంది రహదారి భద్రతా నియమాలు కచ్చితంగా పాటించి, ప్రమాదాలు జరగకుండా చూడాలని కోరారు. ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్లు ధరించి ప్రమాదం బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

## మిరియాల అప్పారావుకు పద్మశ్రీ అవార్డు ప్రదానం మా రావులపాలెంకు గర్వకారణం

**– అవార్డులు పొందిన తెలుగువారందరికీ అభినందనలు**
**– ఎమ్మెల్యే సత్యానందరావు**





**రావులపాలెం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు మా ప్రాంతానికి చెందిన మిరియాల అప్పారావును వరించడం మా రావులపాలెంకు గర్వ కారణం అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెంలోని అప్పారావు ఇంటి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే సత్యానందరావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కళాకారులను గుర్తించడంలో కేంద్ర ప్రభుత్వం మన కొత్తపేట నియోజకవర్గం రావులపాలెంకు చెందిన మిరియాల అప్పారావును ఎంపిక చేయడం అభినందనీయమన్నారు. కానీ ఇటీవలే ఆయన మరణించడం, పైగా నిన్ననే ఆయన పెద్ద కర్మ జరగడం బాధాకరం అని వాపోయారు. ఆయన పెద్ద ఖర్మ రోజే పద్మశ్రీ పురస్కార ప్రకటన వెలువడటం జరింగిందని తెలిపారు. సింగపూర్, కువైట్ వంటి దేశాల్లో కూడా అప్పారావు తన ప్రదర్శనలు ఇచ్చారని, అయిదు వేలకు పైగా ప్రదర్శనలు చేయడమే కాకుండా నేడు బుర్రకథ చెప్పే అనేకమంది ఆయన శిష్యులేనని సత్యానందరావు గుర్తుచేశారు. ఈ సందర్భంగా అప్పారావు ఆత్మకు శాంతి చేకూరాలని ఎమ్మెల్యే సత్యానందరావు కోరుతూ నివాళులు అర్పించారు. అవార్డులు అందుకున్న తెలుగువారందరికీ అభినందనలు..వివిధ రంగాలలో కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన అవార్డులలో పద్మ భూషణ్ అవార్డు గ్రహీత నందమూరి బాలకృష్ణ, పద్మశ్రీ వరించిన మందకృష్ణ మాదిగ, పద్మ విభూషణ్ దువ్వూరి నాగేశ్వరరెడ్డి, పద్మశ్రీ కె.ఎల్. కృష్ణయ్య, మాడుగుల నాగఫణి శర్మ, పంచముఖి రాఘవాచార్య లకు ఎమ్మెల్యే సత్యానందరావు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దేశంకోసం ప్రాణాలు అర్పించిన త్యాగధనుల స్ఫూర్తితో సేవలందించాలి

**– ఎమ్మెల్యే సత్యానందరావు**



**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** దేశం కోసం ప్రాణత్యాగ చేసి స్వాతంత్ర్యం సాధించిన త్యాగధనుల స్ఫూర్తితో సేవలు అందించాలని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం ఎమ్మెల్యే క్యాంపుకార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం సత్యానందరావు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం తీసుకొచ్చి స్వపరిపాలనకు ఆద్యులైన మహనీయులను గుర్తుచేసుకుంటూ వారి అడుగుజాడల్లో నడవాలని ఉద్బోధించారు.

ఆమహనీయులు త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని ఎమ్మెల్యే సత్యానందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,బండారు సంజీవ్, గుత్తుల రాంబాబు, చిలువూరి సతీష్‌రాజు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలవరం నిర్వాసితుల పతాక యాత్రను జయప్రదం చేయండి - సిపిఎం



**చింతూరు, మేజర్ న్యూస్ :** సిపిఎం రాష్ట్ర మహాసభలు ఫిబ్రవరి 1,2,3 తేదీలలో నెల్లూరులో జరుగుతున్నటువంటి నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న ఐదు ప్రధానమైన సమస్యలపై చర్చించేందుకు రాష్ట్రవ్యాప్తంగా పతాక యాత్రలు చేయడం జరుగుతుందని అందులో ఈ ప్రాంతంలో ప్రధాన సమస్యగా ఉన్న పోలవరం నిర్వాసితుల సమస్యలపై మహాసభలు చర్చించేందుకు ఈనెల 29న విలీన నాలుగు మండలాల్లో మాజీ ఎంపీ మధు సారధ్యంలో పతాక యాత్ర చేయడం జరుగుతుందని, యాత్రని నిర్వాసితులందరు జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్ పిలుపునిచ్చారు.ఆదివారం నాడు చింతూరు సిపిఎం కార్యాలయంలో ముర్రం రంగమ్మ అధ్యక్షతన జరిగిన మండల కమిటీ సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వాలు మారుతున్న పోలవరం నిర్వాసితుల సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదని అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రారంభంలో ఒకటి రెండు గ్రామాలకు కొంత పరిహారం ఇచ్చి చేతులు దులుపుకుంటున్న పరిస్థితి ఉందని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్నకూటమి ప్రభుత్వంలో కేంద్ర ప్రభుత్వం భాగస్వామ్యంగా ఉన్నందున నిర్వాసితులందరికీ న్యాయం చేసే అవకాశం ఉందని, కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి నిధులు రాబట్టాల్సిన అవకాశం ఉన్నప్పటికీ ప్రాజెక్టు గురించి మాట్లాడుతున్నారే తప్ప నిర్వాసితుల గురించి మాట్లాడటం లేదని అన్నారు. నిర్వాసితులు ఎంతో ఆశతో కూటమి ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని ఆ దిశగా ప్రభుత్వం పని చేయాలని డిమాండ్ చేశారు. రానున్న మూడు సంవత్సరాల కాలంలో పోలవరం నిర్వాసితుల సమస్యలపై పోరాటం చేసే దిశగా, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకొచ్చే దిశగా రాష్ట్ర మహాసభలలో చర్చించడం జరుగుతుందని అన్నారు. దీని కోసమై మహాసభలకు మూడురోజులు ముందు నుండి పోలవరం ముంపు ప్రాంతాల్లో పతాకయాత్ర నిర్వహించి నిర్దిష్టంగా సమస్యలపై అధ్యయనం చేసి మహాసభలో చర్చించడం జరుగుతుందని అన్నారు. దాని కొరకు ఈనెల 29న బొజ్జరాయిగూడెంలో ప్రారంభమై చట్టి చింతూరు కోడేరు మీదుగా విఆర్ పురం కూనవరం ఎటపాక మండలాల మీదుగా యాత్ర సాగుతుందని అన్నారు. ఈ సందర్భంగా చింతూరులో జరిగే సభను నిర్వాసితులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యవర్గ సభ్యులు మల్లం సుబ్బమ్మ, మొట్టుమ్ రాజయ్య, మండల కమిటీ సభ్యులు మడకం చిన్నయ్య, సవలం కన్నయ్య, పట్రా రమేష్, కారం సుబ్బారావు, సోడి లెనిన్, సోడి చిన్నమ్మి, పాండు నాగార్జున, తెపల్ల లక్ష్మయ్య, మడివి రాజేష్, ఆసు గణేష్, మడకం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్ఐసి ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**– ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి అవార్డులు**
**– అవార్డులు అందుకున్న జె. వెంకటేశ్వరరావు, సలాది ఉదయభాస్కర రావు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జనవరి 26వ తేదీ ఆదివారం రాజమండ్రి ఎల్ఐసి డివిజన్ కార్యాలయంలో సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎం సంధ్యారాణి జాతీయ పతాకాన్ని ఎగరవేసి రిపబ్లిక్ డే వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన గణతంత్రదినోత్సవాన్ని పురస్కరించుకొని భారత పౌరులుగా ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా,ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలని ఆకాంక్షిస్తూ దేశ ప్రజలందరికీ 76 వ "గణతంత్ర దినోత్సవ" శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశ సర్వతోముఖ అభివృద్ధికి ఎల్ఐసి అన్ని విధాల తోడ్పడుతుందని ఎల్ఐసి లో ఉన్నందుకు మనందరం గర్వపడాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఉత్తమ పనితీరు కనబరిచిన వారికి అవార్డులు ప్రధానంచేశారు. ఈ సందర్భంగా తణుకు బ్రాంచ్ డెవలప్మెంట్ ఆఫీసర్ జె వెంకటేశ్వరరావుకు, చీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ గా తణుకు ఎల్ఐసి బ్రాంచ్ లో సేవలు అందిస్తున్న ఆయన శిష్యుడు సలాది ఉదయ భాస్కర రావుకు ఉత్తమ పనితీరు కనబరిచినందుకు సీనియర్ డివిజనల్ మేనేజర్ ఎం. సంధ్యారాణి చేతుల మీదగా రాజమండ్రి డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ సత్యనారాయణ సాహూ,సేల్స్ మేనేజర్ శ్రీనివాసరావు, క్లియా మేనేజర్ రంగనాయకులు, డిప్యూటీ క్లియ మేనేజర్ శ్రీ కిరణ్ తదితర ఉన్నతాధికారుల సమక్షంలో అవార్డులు అందజేశారు. గురు శిష్యులు ఇద్దరు ఒకే వేదికపై అవార్డులు అందుకోవడం పట్ల పలువురు వారిని అభినందించారు. అదేవిధంగా రాజమండ్రి డివిజన్లోని అన్ని ఎల్ఐసి బ్రాంచ్ కార్యాలయాలు వద్ద రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. తణుకు ఎల్ఐసి బ్రాంచ్ ఆవరణలో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలు లో సీనియర్ బ్రాంచ్ మేనేజర్ కె ఎస్ రాజశేఖర్ అసిస్టెంట్ మేనేజర్ గంటా దుర్గాప్రసాదుల ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా జరిగాయి.

## కేఎస్ఎన్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సామర్లకోట,మేజర్‌న్యూస్:** ప్రస్తుతపోటీ ప్రపంచంలో విద్యార్థులు క్రమశిక్షణ కలిగి జ్ఞానం పెంపొందించుకోవాలని పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన రాజప్ప పేర్కొన్నారు. ఆదివారం సామర్లకోట ప్రసన్నాంజనేయ నగర్ లో గల కెఎస్ఎన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిన రాజప్ప మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవం గా దేశవ్యాప్తంగా మనమందరం జరుపుకుంటున్నారని అన్నారు అనంతరం మరో ముఖ్య అతిథి కుడా చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ దేశానికి లేని దృఢమైన రాజ్యాంగం మన భారతదేశానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించడం జరిగిందని తెలిపారు. పిల్లలకు విద్యార్థి దశ నుండే రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించాల్సిన అవసరత ఉందని అన్నారు. స్వాతంత్రం పట్ల విద్యార్థులకు అవగాహన కలిగిస్తూ సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించిన కేఎస్ఎన్ కళాశాల యాజమాన్యాన్ని బాబు అభినందించారు. అంతకుముందు కేఎస్ఎన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే చినరాజప్ప ఆవిష్కరించారు. అనంతరం స్వేచ్ఛ స్వాతంత్రానికి చిహ్నంగా పావురాలను విడిచిపెట్టారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ రాజ సూరిబాబు రాజు, సామర్లకోట మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్,అడబాల కుమార స్వామి, కంటే జగదీష్ మోహన్, సరోజ వాసు, పిట్టా జానకి రామారావు,పాఠశాల కరస్పాండెంట్ కుమారి,పాఠశాల డైరెక్టర్ పి.శ్రీను,ప్రిన్సిపాల్ రాధ కృష్ణ, ఏవో వెంకటేశ్వరరావు, అర్జున్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆదిత్య పాఠశాలల్లో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కాకినాడ,మేజర్‌న్యూస్:** స్థానిక శ్రీనగర్ ఆదిత్య పాఠశాలలో 76వ గణతంత్ర దినోత్సవ సంబరాలు అంబరాన్నంటాయి. శ్రీనగర్ పాఠశాల ప్రిన్సిపాల్ టి.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా డా.ఎం.వి.వి.జగన్మోహన్ (సీనియర్ కన్సల్టెంట్ ఫిజిషియన్, సి.ఎం.సి. పిఠాపురం, మెడికోవర్ హాస్పిటల్స్ కాకినాడ) జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సభలోని వారంతా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. తదుపరి విచ్చేసిన ముఖ్య అతిథి త్రివర్ణ పతాకావిష్కరణ చేసి జెండా వందనం సమర్పించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ టి.రమేష్ మాట్లాడుతూ త్యాగధనుల కృషి ఫలితంగా ఏర్పడిన స్వాతంత్ర్య ఫలాలను అనుభవించడంతోపాటు భవిష్యత్తు తరాలకు మరింత అభివృద్ధిని అందించాలని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ విజయ ఉమాపతి మాట్లాడుతూ సత్యం, అహింస, శాంతి, సంఘీభావం, సోదరభావం వంటి గొప్ప ఆదర్శాలను ప్రతిష్టించిన రోజు ఈరోజని అన్నారు. ముఖ్యఅతిథి డా.ఎం.వి.వి.జగన్మోహన్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం పట్ల మన బాధ్యతను గుర్తు చేసేదే ఈ రిపబ్లిక్ డే అని అన్నారు. ఈ వేడుకల్లో పాఠశాల విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్యాలు, ప్రదర్శనలు, ఉపన్యాసాలు ప్రాంగణంలో ఉన్న ప్రతీ ఒక్కరిని దేశభక్తి భావనలో ముంచెత్తాయి. తదుపరి వివిధ అంశాలలో విశేష ప్రతిభ కనబరచిన విద్యార్థులకు ముఖ్యఅతిథి చేతుల మీదుగా బహుమతి ప్రధానోత్సవం జరిగింది. అనంతరం ఆదిత్య విద్యాసంస్థల వ్యవస్థాపక చైర్మన్ ఎన్.శేషారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల డైరెక్టర్ ఎన్.శృతి రెడ్డి తల్లిదండ్రులకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు.

సూర్య
తూర్పుగోదావరి
సోమవారం,
27 జనవరి 2025



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** గణతంత్ర దినోత్సవ వేడుకలను కొవ్వూరు పట్టణంలోని కోర్టు ఆవరణ నందు ఘనంగా నిర్వహించారు. తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి ఎం అనురాధ జాతీయ జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం తెలియజేశారు. జాతీయ నాయకుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ అదనపు జిల్లా జడ్జి ఎం.అనురాధ మాట్లాడుతూ రాజ్యాంగం ద్వారా భారత దేశంలో ప్రతి పౌర్ణమి ప్రాథమిక హక్కులను కల్పించడం జరిగిందని ఆ హక్కుల ద్వారానే ప్రతి పౌరుడు స్వేచ్ఛ స్వాతంత్రంతో జీవించగలుగుతున్నాం అన్నారు. ఎందరో మహనీయులు ప్రాణాలను త్యాగం చేసి భారతదేశానికి స్వాతంత్రాన్ని అందించారని, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను మరువలేమని వారి జీవితాలను ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సీనియర్ సివిల్ జడ్జి జివి వి.ఎల్. సరస్వతి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సాయికృష్ణ, ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే.నాగలక్ష్మి, కొవ్వూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు యాగంటి చలపతిరావు, తక్కెళ్ళ చిట్టిబాబు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## కాకినాడలో ఈ నెల 27న సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కార (పీజీఆర్ఎస్) కార్యక్రమం

– జిల్లా కలెక్టర్ షణ్మోహన్

**కాకినాడ, మేజర్ న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో ఈ నెల 27న కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్ హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండల స్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగా ఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ఆదేశించారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

# దేశ సమైక్యత, సమగ్రతల పరిరక్షణ, పురోగతి కొరకు అందరం సమిష్టిగా కృషి చేద్దాం







– జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

**కాకినాడ,మేజర్న్యూస్ :** ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ దేశ సమైఖ్యత, సమగ్రతల పరిరక్షణ, పురోగతి కొరకు అందరం సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి జిల్లా ప్రజలకు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక పోలీస్ పెరేడ్ మైదానంలో జిల్లా స్థాయి 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ముఖ్య అతిధిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలనుద్దేశించి ప్రసంగించి గణతంత్ర దినోత్సవ సందేశమిచ్చారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా జడ్పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు, ఎం.ఎల్.సి. కర్రి పద్మశీ, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, పంతం నానాజీ, రాష్ట్ర సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, కాకినాడ అర్బన్ డవలెప్మెంట్ అథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్, జాయింట్ కలెక్టర్ రాహూల్ మీనా, కాకినాడ మున్సిపల్ కమీషనర్ భావన, అడిషనల్ ఎస్పి యంజెవి భాస్కరరావు, అసిస్టెంట్ కలెక్టర్ హెచ్.ఎస్ భావవ, ట్రైనీ ఐపిఎస్ సుస్మిత పాల్గొన్నారు. కార్యక్రమంలో తొలుత ఆయన సాయుధ పోలీస్ దళాలు, ఎన్.సి.సి. కాడెట్లు నిర్వహించిన సాంప్రదాయ గార్డ్ ఆఫ్ ఆనర్, మార్చ్ పాస్ట్ కవాతులను తిలకించి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసారు. అనంతరం జిల్లా ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తూ ముందుగా అందరికీగణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. భారత రత్న బాబా సాహేబ్ అంబేత్కర్ జాతికి అందించిన పవిత్ర రాజ్యాంగం పునాదిగామహోన్న ప్రజాస్వామ్య సౌధాన్ని నిర్మించుకున్నామని, రాజ్యాంగం మనకందించిన హక్కులను సద్వినియోగం చేసుకుంటూ, పౌరులుగా దేశసమైఖ్యత, సమగ్రతల పరిరక్షణ, పురోగతి కొరకు ప్రజలందరం సమిష్టిగా కృషిచేద్దామని ఆయన పిలుపునిచ్చారు. అలాగే జిల్లాలో విజయవంతంగా అమలౌతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను, వివిధ రంగాలలో జిల్లా ప్రగతిని ఆయన ప్రజలకు వివరించారు. రైతు సంక్షేమం లక్ష్యంగా గత ఖరీఫ్ సీజనులో 6,330 కోట్ల రూపాయలు, రబీ సీజనులో ఇప్పటివరకూ 620 కోట్ల రుణాలు పంపిణీ చేసామన్నారు. అక్టోబరు నెలలో అధిక వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులకు 18.68 లక్షలు ఇన్ పుట్ సబ్సిడీ జమ చేసాం, పియం కిసాన్ పథకం ద్వారా 1,32,801 రైతు కుటుంబాలకు 52 కోట్ల రూపాయలు పెట్టుబడి సహాయాన్ని రెండు విడతల్లో అందించామన్నారు. రాష్ట్రీయ కృషి వికాస యోజన ద్వారా ఈ సంవత్సరం 165 హెక్టార్లలో ఉద్యాన పంటలు చేపట్టాం, 3 వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ తోటలు విస్తరిస్తున్నామన్నారు.

పిఎంఎస్ఎస్వై ద్వారా 2 కోట్ల 43 లక్షలు విలువైన 338 యూనిట్లను



మత్స్యకారులకు మంజూరు చేసామన్నారు.సముద్ర వేటలో మరణించిన 13 మంది మత్స్యకారుల కుటుంబాలకు 65 లక్షలు ఎక్స్ గ్రేషియా పంపిణీ చేసాం, ఓఎన్జీసీ పైపులైన్ పనుల వల్ల జీవనోపాధి కోల్పోయిన మత్స్యకారులకు 243 కోట్ల 23 లక్షలు పరిహారం ఇప్పించాం, స్వయం సహాయక సంఘాలకు డిఆర్డిఏ ద్వారా 1001 కోట్ల 63 లక్షలు, మెప్మా ద్వారా 425 కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు కల్పించామన్నారు. జిల్లాలో 1,253 పాఠశాలల్లో చదువుతున్న 1,33,258 మంది పాఠశాల విద్యార్థులతో పాటు, ఇంటర్మీడియేట్ విద్యార్థులకు కూడా డొక్కా సీతమ్మ మధ్యాహ్న బడి భోజన పథకం అమలు చేస్తున్నామన్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకం ద్వారా 16,43,071 పాఠ్యపుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశామన్నారు. డా.ఎన్.టి.ఆర్. వైద్య సేవా పథకం క్రింద ఇప్పటి వరకూ 176 కోట్ల రూపాయల విలువైన 93,142 చికిత్సలను పేదలకు ఉచితంగా నిర్వహించా మన్నారు. కాకినాడ జిజిహెచ్లో కేన్సర్ రోగుల చికిత్స కొరకు ప్రివెంటీవ్ అంకాలజీ, పాలియేటీవ్ కేర్ ఓపిడి లను, 6 పడకల ఐసియు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం క్రింద ఈ సంవత్సరం కోటీ 68 లక్షల నిధులతో 600 మందికి ఉపకరణాలు, ఇతర ప్రయోజనాలు కల్పిస్తున్నామన్నారు. పిఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలి యోజన క్రింద 538 గృహాలకు సౌర విద్యుత్ పానెల్ల ఏర్పాటు చేసి 1979 కిలోవాట్ల ఉత్పాదకతను సాధించడం జరిగిందన్నారు. ఎంఎస్సి-సిడిపి ప్రోగ్రాం ద్వారా 55.53 కోట్ల పెట్టుబడితో 3 పారిశ్రామిక క్లస్టర్లను, 13.30 కోట్ల నిధులతో పెద్దాపురంలో ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంపెక్స్ అభివృద్ధి చేస్తున్నామన్నారు .అనంతరం గణతంత్ర వేడుకలలో భాగంగా పాఠశాల విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలను, వివిధ శాఖలు ప్రదర్శించిన శకటాలను, స్టాళ్లను జిల్లా కలెక్టర్ షణ్మోహన్, అతిధులుతో కలిసి తిలకించి, చివరిగా ఉత్తమ సేవలు అందించిన అధికారులు, సిబ్బందికి, శకటాలు, సాంస్కృతిక ప్రదరనలో బహుమతి పొందిన శాఖలు, విద్యార్థులకు ప్రశంసా పురస్కారాలను, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదికారి జె.వెంకట్రావు, ఆర్డిఓ ఎస్.మల్లిబాబు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, పాఠశాల విద్యా ర్థులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న సాయుధ దళాల కవాతు, శకటాల ప్రదర్శన..**

76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్మడ్ రిజర్వడ్, సీవిల్, క్విక్ రియాక్షన్ టీం, ఉమెన్ కంటెన్జెంట్బీ హెూంగార్డు, రెడ్ క్రాస్ దళాలు నిర్వహించిన సాంప్రదా కవాతు ఆహూతులను అలరించింది. ఈ ప్రదర్శనలో ఉత్తమ కవాతుకుగాను ప్రథమ బహుమతి ఆర్మడ్ రిజర్వడ్ పోలీస్, ద్వితీయ బహుమతి క్విక్ రియాక్షన్ టీం, ఉమెన్ కంటెన్జెంట్ తృతీయ బహుమతి, రెడ్క్రాస్కు కన్సిలేషన్ బహుమతిని జిల్లా కలెక్టర్, ఎస్పీ చేతుల మీదుగా అవార్డులు ప్రధానం చేశారు. గణతంత్ర దినోత్సవ సందర్భంగా అన్నవరం సత్యనారాయణ స్వామి దేవస్థానం, గృహ నిర్మాణం, పాఠశాల విద్యా, వైద్య ఆరోగ్యం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, జిల్లా అటవీ, విద్యుత్ శాఖలు తమ పథకాలుపై శకటాలు ప్రదర్శించాయి. ఈ ప్రదర్శనలో ప్రథమం డ్వామా, ద్వితీయ విద్యుత్, తృతీయ వైద్య ఆరోగ్యశాఖలు బహుమతలు అందుకున్నాయి.

**అలరించిన సాంస్కృతిక ప్రదర్శనలు..**గాంధీనగర్ మున్సిపల్ బాలికల పాఠశాల, తొండంగి కేజీబీవీ బాలికల పాఠశాల, జగన్నాధపురం చర్చ స్క్వేర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలికలు ఉన్నత పాఠశాల, జగన్నాధపురం సెంటెన్స్ ఎయిడెడ్ బాలికల ఉన్నత పాఠశాల, రమణయపేట గ్రీన్ వుడ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలు దేశభక్తి పూరిత గీతాలతో, బృంద నాట్యాలతో సభికులను అలరించారు. వీటిలో జగన్నాధపురం చర్చ్ స్క్వేర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలికలు ఉన్నత పాఠశాలకు ప్రథమం, గాంధీనగర్ మున్సిపల్ బాలికల పాఠశాలకు ద్వితీయ; జగన్నాధపురం సెంటెన్స్ ఎయిడెడ్ బాలికల ఉన్నత పాఠశాలకు తృతీయ; తొండంగి కేజీబీవీ బాలికల పాఠశాలకు నాల్గో స్థానం, గ్రీన్ వుడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కు కన్సోలేషన్ బహుమతులు అందుకున్నారు.

**వివిధ శాఖలచే స్టాళ్ల ప్రదర్శన..**గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా హార్టికల్చర్, సెరికల్చర్, ఏపీఎంఐపీబీ మహిళా శిశు సంక్షేమం, జిల్లా వ్యవసాయ శాఖ, డీఆర్డిఏ, మెప్మాబీ ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ, డ్వామా శాఖల ద్వారా ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాలపై స్టాల్స్ ప్రదర్శించారు. ఇందిలో ఉత్తమ స్టాల్స్ జిల్లా మత్స్యశాఖకు ప్రథమం, ఆర్డబ్ల్యూఎస్, పంచాయితీ, డ్వామా శాఖలకు ద్వితీయ; హార్టికల్చర్, సెరికల్చర్, ఏపీఎంఐపీ తృతీయ బహుమతులు అందుకున్నారు. జిల్లాలో వివిధ శాఖల ద్వారా ఉత్తమ సేవలను అందించిన 280 మంది అధికారులు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ ప్రశంసా పురస్కారాలను అందజేశారు.

## బాలు అక్కిసకు 'సేవా రత్న' అవార్డు



**రంపచోడవరం,మేజర్న్యూస్ :** హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిసకు 'సేవా రత్న' అవార్డు లభించింది. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని విజయ వాడలో జరిగిన కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్ర ప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస కు 'సేవా రత్న' అవార్డు ఇండియన్ యాక్ట్ అవేర్నెస్ అనే ప్రముఖ సంస్థ వారు అందజేసారు. ఆంధ్రప్రదేశ్లోనే కాకుండా పలు రాష్ట్రాలలో జరిగిన కార్యక్రమాలలో మానవ హక్కులు, ఇతర చట్టాలపై హ్యూమన్ రైట్స్ వాచ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు బాలు అక్కిస అవగాహన కల్పించిన నేపథ్యంలో ఈ అవార్డు ప్రకటించడం జరిగిందని నిర్వాహకులు తెలియజేసారు. గతంలో బాలు అక్కిస ప్రతిష్టాత్మకమైన 'ఓపి మంగా' జాతీయ అవార్డు న్యూఢిల్లీలో స్వీకరించడం జరిగింది. కాగా సేవా రత్న అవార్డు అందుకున్న బాలు అక్కిస ను పలువురు అభినందించారు.

## డిగ్రీ కళాశాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవం



రంపచోడవరం, మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రంపచోడవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల అల్యూమిని అసోసియేషన్ ప్రెసిడెంట్ పి.నాగవీరభద్రరావు హాజరయ్యారు. ఈసందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.వసుధ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సంపూర్ణ స్వరాజ్యం కోసం ఎందరో స్వాతంత్ర సమరయోధులు కృషి చేశారని పేర్కొన్నారు. అలాగే కళాశాల సాధించిన ప్రగతిని వివరించారు. కాగా గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, అల్యూమిని అసోసియేషన్ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ వారిని ప్రిన్సిపాల్ డాక్టర్ వసుధ అభినందించారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,00,116లు విరాళం



అన్నవరం, మేజర్ న్యూస్ : కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి భీమవరం గ్రామ వాస్తవ్యులు జి.సోమ వెంకట కార్తీక్ రూ.1,00,116లు విరాళం దేవస్థానం ఈవో వి.సుబ్బారావుకు అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో ఫిబ్రవరి 11వ తారీఖున లక్ష్మి ప్రసన్న, రోహిత్ సత్య శివ సాయి కార్తీక్ పేరు మీద అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు.

## ఉత్తమ వైద్యాధికారిగా డాక్టర్ గౌతమి



ఎటపాక, మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు డివిజన్ పరిధిలో ఎటపాక మండలం లక్ష్మి పురం ప్రభుత్వ వైద్యశాలలో వైద్యం నిర్వహిస్తున్న డాక్టర్ గౌతమి చింతూరు ఐటీడీఏ పిఓ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారాన్ని ఆదివారం అందుకోవడం జరిగింది. డాక్టర్ గౌతమి అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఎటువంటి స్వార్థం లేకుండా ప్రజాసేవ ధ్యేయంగా ప్రజలకు సేవలు అందించిన నందుకు గాను ఐటీడీఏ పిఓ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందించడం జరిగింది. డాక్టర్ గౌతమికి ఉత్తమ సేవా పురస్కారం రావడంతో లక్ష్మిపురం వైద్య సిబ్బంది, చింతూరు పరిధిలో పనిచేస్తున్న ప్రభుత్వ వైద్యులు, లక్ష్మీపురం గ్రామస్తులు, రాజకీయ నాయకులు ఆమెకు అభినందనలు తెలియజేశారు.

## వాలీబాల్ టోర్నమెంట్ లోగో ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆనందరావు



**అమలాపురం, మేజర్ న్యూస్ :** ఉప్పలగుప్తం మండలం, గొల్లవిల్లి గ్రామంలో నిర్వహించే అరిగెల శ్రీరంగయ్య మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ లోగోను ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు ఆదివారం ఆవిష్కరించారు. మాజీ జడ్పీటీసీ టీడీపీ సీనియర్ నాయకులు దేశంశెట్టి లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో జరుతున్న ఈ కార్యక్రమనికి భారీ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో అమ్మడా చైర్మన్ అల్లాడ స్వామినాయుడు, రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి, జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి నల్లా స్వామి, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ, జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు యాళ్ల దొరబాబు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ మరిడమ్మ అమ్మవారిని దర్శించుకున్న జడ్జి లక్ష్మీ ప్రసన్న



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న ఉభయ తెలుగు రాష్ట్రాలకు ప్రసిద్ధి చెందిన శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారిని ఆదివారం ఎం.ప్రసన్న లక్ష్మీ (మెజిస్ట్రేట్ కోర్టు -2 కాకినాడ) జడ్జి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అసిస్టెంట్ కమీషనర్ పర్యవేక్షణలో వేదపండితులు అమ్మవారి దర్శనం కల్పించి, వేద ఆశీర్వచనాలు అందజేసి, అనంతరం ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్కుమార్, సిబ్బంది ఎస్.వెంకటరమణ, వరహాలు, లోవ, శివ తదితరులు ఉన్నారు.

## పెద్దాపురంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

– దేశ విజయ గాధలను స్మరించుకుంటూ నూతన ఉత్సాహంతో కొత్త లక్ష్యాల వైపు అడుగులు

– ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురంరూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణ, మండలాలలో ప్రభుత్వ కార్యాలయాలలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో అత్యంత వైభవంగా ఆదివారం జరిగాయి. దీనిలో భాగంగా పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ కె.శ్రీరమణి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమల్లోకి వచ్చిందని, ప్రతీ యేటా జనవరి 26న రిపబ్లిక్ డేగా యావత్తు భారతదేశం వేడుకలుజరుపుకుంటుందని ఆమె తెలిపారు. దేశ పౌరులకు రిపబ్లిక్డే పండుగ ప్రేరణగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు. దేశవిజయగాధలను స్మరించుకుంటూ నూతన ఉత్తేజంతో, కొత్త లక్ష్యాల వైపు అడుగులు వేయించేందుకు దేశ పౌరులకురిపబ్లిక్డే పండుగ ప్రేరణగా నిలుస్తుందని ఆమె తెలిపారు. దీనిలో భాగంగా పోలీసు కవాతు పోలీసులు నిర్వహించగా,ఆర్డీఓ కె.శ్రీరమణి పోలీసు వందనం స్వీకరించారు. విద్యార్థులకు చాక్లెట్లు, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కార్యాలయ ఏఓ మాధవరావు, డి.టి.భానుకుమార్,నారాయణ, సత్తిబాబు, ఆనంద్, దయానందరాజు, విజయకుమారి,కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మీ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. విద్యార్థులకు, స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కార్యాలయసిబ్బంది, వీఆర్వోలు, తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్యలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





**కాకినాడ,మేజర్న్యూస్ :** లక్ష్య ఇంటర్ నేషనల్ పాఠశాల నందు 76వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ బి.వి. వెంకటేశ్వరరావు, గౌరవ అతిథిగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. సుగుణా రెడ్డి విచ్చేశారు. లక్ష్య పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. సుగుణా రెడ్డి, ప్రిన్సిపాల్ వందన బోహ్రా సమక్షంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ వెంకటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్. సుగుణా రెడ్డి మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలన నుండి మన దేశానికి స్వాతంత్ర్యమును తీసుకురావడం కోసం ఎందరో మహనీయులు కృషి చేశారని, వారి కృషి ఫలితంగానే ఈరోజు మనం ఇటువంటి స్వేచ్ఛా జీవనాన్ని సాగిస్తున్నామని కానీ 1947 నాటికి మనకు సంపూర్ణ రాజ్యాంగం లేదని దాని కోసం డా బి. ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో ఏడుగురు సభ్యులతో కూడి రాజ్యాంగం వ్రాయబడినదని, ఈ రాజ్యాంగమే జనవరి 26, 1950న దేశం మొత్తం అమలులోకి వచ్చిందని తెలిపారు.

సృజన మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ నందు సీనియర్ డాక్టర్గా బాధ్యతలు నిర్వహిస్తూ, మంచి హస్తవాసి గల డాక్టర్గా ప్రజల అభిమానాన్ని సంపాదించుకున్న డాక్టర్ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా ఈ గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈయన విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ దేశ ప్రత్యేకతను, దేశ గౌరవాన్ని నిలబెట్టడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, ప్రతి ఒక్క విద్యార్థి దేశభక్తిని కలిగి ఉండాలని దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను తృణ ప్రాయంగా అర్పించిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాన్ని స్మరించుకోవాలని దేశ గౌరవాన్ని ఇనుమడింపజేసే కృత్యాలను చేయాలని, భారత రాజ్యాంగాన్ని రూపొందించి, దానిని అమలు పరిచిన రోజే "గణతంత్ర్య దినోత్సవమని" అందుకే భారతీయులు నియమం తప్పకుండా ఈ రిపబ్లిక్ డే వేడుకలను జరుపుకుంటారని తెలిపారు.పాఠశాల ప్రిన్సిపాల్ వందన బోహ్రా మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం కృషి చేసిన గాంధీ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతారామరాజు, నేతాజీ, తిలక్, అనిబిసెంట్, ఝాన్సీ రాణి, మొదలైన దేశనాయకుల త్యాగాన్ని గుర్చి వివరించారు. అంతేకాకుండా "నేటి బాలలే భావి భారత పౌరులు" కాబట్టి ప్రతీ ఒక్కరూ బాల్యం నుండే దేశ భక్తిని, చక్కటి క్రమశిక్షణను కలిగి తల్లి దండ్రులకు, దేశానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె తెలిపారు. గణతంత్ర్య దినోత్సవ వేడుకలలో భాగంగా విద్యార్థిని విద్యార్థులు మార్చి ఫాస్ట్ చేసి, రకరకాల పిరమిడ్ కృత్యాలను నిర్వహించారు. విద్యార్థులు దేశభక్తి నాయకులు వేషధారణలను ధరించి, చక్కటి ఏకపాత్రాభినయాలను రసవత్తరంగా పోషించారు. పలు దేశభక్తి గేయాలను ఆలపించి పలురకాల నృత్య ప్రదర్శనలు, నాటికలు, ఉపన్యాసాలను మరియు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి, అందరి మన్ననలు పొందారు.

## ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని ప్రాథమిక హక్కులను కల్పించింది భారత రాజ్యాంగం

– కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి.విశ్వం



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** భారతదేశ ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని ప్రాథమిక హక్కులను కల్పించింది భారత రాజ్యాంగం అని కొవ్వూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. విశ్వం అన్నారు. ఆదివారం భారతదేశ రాజ్యాంగ దినోత్సవం రిపబ్లిక్ డే ను పురస్కరించుకొని కొవ్వూరు పట్టణంలోని హెూలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు గణతంత్ర దినోత్సవం వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. విద్యార్థిని,విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలో ఆకర్షణగా నిలిచారు. పాఠశాల ప్రాంగణం త్రివర్ణ పతాకాలతో రెపరెపలాడింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ విశ్వం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం తెలియజేశారు. ఈ సందర్భంగా విశ్వం మాట్లాడుతూ ప్రతి పౌరుడు దేశం పట్ల సమాజం పట్ల గౌరవం కలిగి ఉండాలన్నారు. ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితంగా భారత దేశ స్వాతంత్రంను పొందామని అన్నారు. ఈ కార్యక్రమంలో హెూలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ నెల్సన్ అంటోనీ, జెస్సీ నెల్సన్, పోల్ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన పర్వదినం గణతంత్ర దినోత్సవం



కొవ్వూరు, మేజర్న్యూస్ : భారతదేశ పౌరులకు స్వేచ్ఛ స్వాతంత్ర్యాన్ని భారత రాజ్యాంగం ద్వారా కల్పించిన బడిన పర్వదినం గణతంత్ర దినోత్సవం అని కొవ్వూరు నియోజకవర్గ జనసేన ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే టీవీ.రామారావు అన్నారు.ఆదివారం కొవ్వూరు పట్టణంలోని జనసేన కార్యాలయం నందు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ పథకాన్ని ఆవిష్కరించి స్వీట్లను పంచారు.ఈ సందర్భంగా టీవీ. రామారావు మాట్లాడుతూ బ్రిటిష్ వారి నుండి స్వాతంత్రం పొందిన భారతీయులు స్వేచ్ఛ స్వాతంత్రయాన్ని పొందిన రోజు గణతంత్ర దినోత్సవ జరుపుకుంటున్నామని అన్నారు. నేడు నిజమైన గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని జగన్మోహన్ రెడ్డి దుర్మార్గపు పాలన నుండి విముక్తిని పొంది ఆంధ్ర రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛ స్వాతంత్రంతో జరుపుకుంటున్న గణతంత్ర దినోత్సవం అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు గాయత్రి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు దేగల రాము, విడిదా వీర్రాజు, ఎంపీటీసీ ఇరుగు బండి సురేష్, ఎంపిటిసి పసలపూడి తాతాజీ, జనసేన పార్టీ పట్టణ మహిళ అధ్యక్షురాలు కడదారి నవ్య, అచ్యుతరాయుడు, జనసేన పార్టీ 16వ ఇంచార్జ్ గెల్లా అవినాష్, జనసేన నాయకులు మాసికి రెడ్డి తేజ, రేగమూడి రమేష్, చీకట్ల సతీష్, పెన్నాడ నారయ్య, రాచర్ల ప్రవీణ్, కొప్పాక విజయ్ కుమార్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
తూర్పుగోదావరి
సోమవారం, 27 జనవరి 2025


## ఉత్తమ వైద్యసేవలలో అపోలో

– గణతంత్ర పురస్కారం ప్రదానం



కాకినాడ, మేజర్ న్యూస్ : ఆరోగ్య వైద్య విభాగంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను కాకినాడ అపోలో ఆసుపత్రికి పురస్కారం లభించింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి ఉభయగోదావరి జిల్లాల్లో ప్రజలకు ఉత్తమ వైద్య సేవలు అందిస్తున్నందుకు పురస్కారం లభించింది. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం జిల్లా కలెక్టర్ షాన్మోహన్ సగిలి చేతుల మీదుగా అపోలో యూనిట్ సీఈవో ఐ. వి.రమణ అందుకున్నారు. సీఈఓ రమణను పలువురు అభినందించారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవం



– కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించిన కమిషనర్ భావన

కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం కొండయ్యపాలెం శారదమ్మ గుడి సమీపాన గల నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ భావన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ అందరికీ 76వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా మహాత్మాగాంధీ చిత్రపటానికి కమిషనర్ భావన, అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, కార్యదర్శి శ్రీకాంత్‌రెడ్డి, ఎస్ఈ కామేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, టీపీఆర్వో శైలజ, మేనేజర్ సత్యనారాయణ, నగరపాలక సంస్థలోని పలు విభాగాల సూపరింటెండెంట్లు, సిబ్బంది అందరూ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే విధుల్లో అంకితభావంతో పనిచేసిన పలువురికి ప్రశంసాపత్రాలను కమిషనర్ భావన, అడిషనల్ కమిషనర్ కె.టి.సుధాకర్ అందజేశారు. అనంతరం అందరికీ స్వీట్లు పంపిణీ చేశారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో ఘనంగా 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : 76వ భారత గణతంత్రదినోత్సవ వేడుకలకు విచ్చేసిన స్వాతంత్ర్య సమరయోధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆహ్వానితులు, విద్యార్థులు, జిల్లా ప్రజలందరికీ జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి తెలియచేశారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో 76వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా కలెక్టర్ హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ ఆధ్వర్యంలో 1950 జనవరి,26న భారతదేశం సర్వోత్తమ రాజ్యాంగంతో సర్వసత్తాక, గణంతంత్ర, ప్రజాస్వామ్య పాలనకు నాంది పలికిన ఈ పవిత్ర రోజును జాతి యావత్తు యేటా పర్వదినంగా జరుపుకుంటున్నాం అన్నారు. పరిపాలనాధక్షుడు, విజన్ ఆంధ్రా 2047 రూపకర్త రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు ,ఉపముఖ్యమంత్రి శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ నేతృత్వంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర విజన్‌లో భాగంగా జిల్లాను అన్నిరంగాల్లో ఆదర్శంగా నిలిపేందుకు కృషి చేస్తున్నా మన్నారు. స్వర్ణాంధ్రవిజన్ 10సూత్రాలతో.. పేదరిక నిర్మూలన, అందరికీ ఉద్యోగ ఉపాధి కల్పన, నైపుణ్యం- మానవ వనరుల అభివృది, ఇంటింటికీ నీటి భద్రత, రైతు-వ్యవసాయ సాంకేతికత, ప్రపంచస్థాయి పంపిణీ వ్యవస్థ (లాజిస్టిక్స్),ఆరోగ్యం,సంపద,సంతోషం, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా స్వర్ణాంధ్ర విజన్ రూపొందించడం జరిగిందఎన్నారై.

అన్ని రంగాలలో పరిపూర్ణ ఉత్పాదన, సమగ్ర విధానాలతో జిల్లాను అగ్రగామిగా నిలిపే దిశగా సుపరిపాలన అందిస్తూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలకు మరింత దగ్గరగా పాలనావ్యవస్థ ఉండే విధంగా నిర్ణయాలు అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. జిల్లా మంత్రి, రాజమండ్రి పార్లమెంట్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో






2027 గోదావరి పుష్కరాలకు ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణను అమలు చెయ్యడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు ఎన్టీఆర్ సామాజిక భద్రతా పెన్షన్, ఉచిత ఇసుక, అన్నా క్యాంటిన్, మహిళలకు ఉచితంగా వంటగ్యాస్, ఇంటర్మీడియట్ విద్యార్థుల వరకు డొక్కాసీతమ్మ మధ్యాహ్నం భోజన పథకం వంటి కార్యక్రమాలను స్థానిక ప్రజా ప్రతినిధుల సమన్వయంతో విజయవంతంగా అమలు చేసుకుంటున్నమ న్నారు. ప్రభుత్వ నిధులతో పాటు కార్పోరేట్ సామాజిక భాధ్యత క్రింద సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తూ వసతిగృహాలలో ప్రమాణాలు పెంచేదిశగా పనులు ప్రారంభించామన్నారు.భూ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా గ్రామ సదస్సులను నిర్వహించి రెవిన్యూ వివాద రహిత గ్రామాలుగా తీర్చి దిద్దడం జరుగుతోంది.

జిల్లాలో అమలవుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై విజన్ 2047, రానున్న ఐదేళ్ళ ప్రణాళిక స్వర్ణాంధ్ర విజన్ 2029 వివరిస్తూ,అన్నదాతల సంక్షేమానికి రాష్ట్రప్రభుత్వం కట్టుబడివుంది. ప్రకృతి వ్యవసాయం, పంట మార్పిడి, అంతర్ పంటల వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంగా వ్యవసాయ అనుబంధ రంగాలలో 2029 నాటికి 15 శాతం వృద్ధి రేటు కొరకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. రైతులకు పియం కిసాన్ యోజన పథకం క్రింద జిల్లాలో ఒక లక్షా 700 మంది రైతులకు రూ.20.14 కోట్ల బ్యాంకు ఖాతాలకు జమ,1,09,631 మంది కౌలు రైతులకు పంట సాగుదారు హక్కు పత్రాలు జారీ, ప్రస్తుత రబీ సీజన్ లో 1 లక్షా 10 వేల మెట్రిక్ టన్నుల ఎరువులకు గాను ఇప్పటికే 71 వేల 500 మెట్రిక్ టన్నులు సరఫరా చేసామన్నారు.. పంట రుణాలు, టర్మ్ రుణాలు మంజూరుకు బ్యాంకులకు లక్ష్యాలను నిర్దేశించాం. కిసాన్ డ్రోన్స్ పథకం క్రింద 40 గ్రూపులకు 80 శాతం సబ్సిడిపై యూనిట్స్ పంపిణీ నిమిత్తం 26 మంది డ్రోన్ పైలట్స్ కు శిక్షణ ,నమో డ్రోన్ దీదీ పథకం క్రింద 2021-25లో 60 క్లస్టర్లకు యూనిట్స్ అందిస్తున్నాం. జిల్లాలో 40 వేల ఎకరాల్లో ప్రకృతి వ్యవసాయాన్ని , సహకార రంగం ఆధ్వర్యంలో జిల్లాలో 107 ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల ద్వారా గత ఖరీఫ్ సీజన్ లో 29 వేల 500 మంది గ్రామీణ రైతులకు 574 కోట్ల రూపాయలను రుణాలుగా పంపిణీ చేసినట్లు తెలిపారు.జిల్లా సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్న జిల్లా జడ్జి, న్యాయ మూర్తులకు , మంత్రులకు ప్రజా ప్రతినిధులు కి, అధికారులకి , పోలీసులకు, స్వచ్ఛంధ సంస్థలు, సిబ్బందికి , తదితరులకు అభినందనలు తెలియ చేశారు. కార్యక్రమంలో ఎస్పీ డి నరసింహా కిషోర్, జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, రూడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

## డిఎల్‌పిఓ, సబ్ ట్రెజరీ కార్యాలయాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ : పెద్దాపురం సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఎటిఓ ఎ.కాళీకృష్ణ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా ఎటిఓ కాళీకృష్ణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను ఏటిఓ వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టిఓ ఎండి.నజీరా బేగం, సిబ్బంది ప్రమోద్, అభిషేక్, వీరబాబు, నవీన్, వెంకటలక్ష్మి, రూపావాణి తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులకు, స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. దీనిలో భాగంగా డిఎల్‌పిఓ (డివిజనల్ పంచాయితీ అధికారిణి) కార్యాలయంలో డిఎల్‌పిఓ ఎం.బాలామణి గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.. గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను, విలువలను ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఓ మైథిలి, సిబ్బంది వెంకట్, రెడ్డి, సత్యనారాయణమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు అన్నదానం- పాల్గొన్న భక్తులు



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో వేంచేసియున్న శ్రీశ్రీశ్రీ మరిడమ్మ అమ్మవారి దేవస్థానం నందు ఆదివారం దేవస్థాన అసిస్టెంట్ కమీషనర్ కె.విజయలక్ష్మి ఆధ్వర్యంలో అమ్మవారి దర్శనానికి సుదూర ప్రాంతాల నుండి వచ్చు భక్తులకు దేవస్థానం ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు ఐ.వి.ప్రసాదశర్మ, ఎన్.వి.శాస్త్రి, శంకరశాస్త్రి, ఆసాదులు రాయ రామచంద్రప్రసాద్ (నాని), రాయ విజయ్‌కుమార్,సిబ్బంది వెంకటరమణ, గౌరి,వరహాలు,లోవ,శివ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్



**పెరవలి, మేజర్ న్యూస్ :** కానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంబేద్కర్ సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో జనవరి 26వ తేదీ ఆదివారం అంబేద్కర్ టాలెంట్ టెస్ట్ నిర్వహించడం జరిగినది. ఈ పోటీల్లో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులలో మొదటి బహుమతి కోడూరి లిఖిత క్యాష్ ప్రైజ్ రూ 1500 లు, రెండవ బహుమతి వై శ్రేష్ట క్యాష్ ప్రైజ రూ1000 లు, మూడో బహుమతి అభిషేక్ రూ 500 లు, ప్రత్యేక వ్యాస రచన బహుమతో వర్షిత రూ 300 లు,ఇచ్చారు.పాల్గొన్న ప్రతి ఒక్కరికి గిఫ్ట్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భావన మధుపూర్ణ చంద్, పరీక్షా నిర్వాహకుడు న్యాయవాది వెన్నపు సుధాకర్, నేతల అన్వేష్, బూరుగుపల్లి రాజు. కొమ్మిచెట్టు చిన్ని ఎస్ఎంసి వైస్ చైర్మన్ నరమామిడి శ్రీనివాస్ ప్రధానోపాధ్యాయులు రామాంజనేయులు, యు సుధీర్ తదితరులు పాల్గొన్నారు విజేతలకు బహుమతులు చేయడం జరిగినది.

### ఉత్తమ ఏపీఎంగా పెరవలి ఏపీఎం బండారు రామకృష్ణ

**– గణతంత్ర వేడుకలలో కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా అవార్డు**



**పెరవలి, మేజర్ న్యూస్ :** మండల ఏపిఎం బండారు రామకృష్ణ 2024-25 సంవత్సరానికి అందించిన ఉత్తమ సేవలకు గాను జనవరి 26వ తేదీ ఆదివారం రాజమహేంద్రవరంలో జరిగిన 76వ గణతంత్ర వేడుకల్లో తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి చేతుల మీదుగా ఉత్తమ ఏపీఎం అవార్డును అందుకున్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ వెలుగు డిపార్ట్మెంట్లో పెరవలి ఏపిఎంగా పనిచేయుచున్న రామకృష్ణ కు కలెక్టర్ ప్రశాంతి చేతుల మీదుగా ప్రశంస పత్రాన్ని అందజేశారు. సౌమ్యుడు వివాద రైతుడు అయినా ఏపిఎం బండారు రామకృష్ణ కు ఉత్తమ్ ఏపిఎంగా అవార్డు రావడం పట్ల పెరవలి మండలానికి చెందిన వివిధ గ్రామాల నాయకులు అధికారులు హర్షం వ్యక్తం చేశారు.

### తహసిల్దార్ సత్యనారాయణకు ఉత్తమ సేవా పురస్కారం



రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ : రాజవొమ్మంగి తహసిల్దార్ అల్లు సత్యనారాయణ కు ఉత్తమ సేవా పురస్కారం లభించింది. గణతంత్ర దినోత్సవం రోజున అల్లూరిజిల్లా కేంద్రమైన పాడేరులో జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ చేతుల మీదగా తాహ సిల్దార్ సత్యనారాయణ ఈఅవార్డు అందుకున్నారు.రాజవొమ్మంగి తాహసిల్దార్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుండి ఏజెన్సీలో గిరిజనులకు అనేక భూ సమస్యల ను పరిష్కరించడం జరిగింది. అలానే ఇటీవల ప్రభుత్వం తలపెట్టిన మీ భూమి మీ హక్కులో భాగంగా నిర్వహించిన రెవెన్యూ గ్రామ సభలను సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా గ్రామ సభల్లో వచ్చిన భూ సంబంధిత సమస్యల పరిష్కారానికి విశేషంగా కృషి చేసినందుకు గాను ఉన్నతా ధికారులు గుర్తించి ఉత్తమ తాసిల్దార్ గా అవార్డు ఇవ్వడం జరిగింది. మండలానికి ఆయన చేసిన సేవలు ప్రశంసనీయమని టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గ్రామ సర్పంచ్ రమణి, ఆర్ ఐ చెల్లయ్యమ్మ, విఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు నాయకులు అభినందించారు. అలానే స్థానికపీహెచ్ సి వైద్యాధికారి బి. సుష్మ రంపచోడవరంలో ఎమ్మెల్యే శిరీష దేవి, పి ఓ కట్టా సింహాచలం, సబ్ కలెక్టర్ కల్ప శ్రీ చేతుల మీదుగా ఉత్తమ వైద్యురాలుగా పురస్కారం అందుకున్నారు. అలానే 108 ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, ఎల్ చిట్టిబాబు, స్థానిక మండల పరిషత్ కంప్యూటర్ ఆపరేటర్ కంచెం మనోహర్ రంపచోడవరంలోఎమ్మెల్యే శిరీషదేవి, ఉన్నత అధికారులు చేతుల మీదు గాఉత్తమ సేవ అవార్డు అందుకున్నారు. అవార్డు గ్రహీతులను ఎంపీడీవో యాదగిరే శ్వరరావు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది,వైద్య సిబ్బంది అభినందించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ఫలితమే - రిపబ్లిక్ డే

**– రౌతులపూడి తాహసిల్దార్ ఎస్.సురేష్**



**రౌతులపూడి,మేజర్‌న్యూస్ :** ప్రపంచ మేధావి భారత దేశ ముద్దుబిడ్డ మహాఋషి మహా మనిషి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగ ఫలితమే ఈ గణతంత్ర (రిపబ్లిక్ డే) దినోత్సవమని రౌతులపూడి తహసిల్దార్ ఎస్ సురేష్ అన్నారు.స్థానిక తాహసిల్దార్ కార్యాంలో గణతంత్ర స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1949 నవంబర్ 26న రోజున రూపు దిద్దుకున్న రాజ్యంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిందన్నారు.రాజ్యాంగం అనేది ప్రజలకు సంబంధించిన విషయము అదే రిపబ్లిక్ డే.రిపబ్లిక్ డే అనే పదం లాటిన్ పదము నుండి వచ్చింది అన్నారు.రి ..(రెస్)అంటే విషయం,పబ్లిక్..అంటే ప్రజలు.అదే ప్రజా పాలనకు సంబంధించిన పుస్తకమే రాజ్యాంగమని ప్రతీ భారతీయుడు గుర్తించాలన్నారు. రాజ్యాంగం ద్వారానే ప్రజలకు సామాజిక స్వేచ్ఛ సమానత్వం వంటి హక్కులు కల్పించబడ్డాయి.భారత ప్రజలు హక్కులతోపాటు బాధ్యతలను మరువరాదన్నారు.జాతీయ పతాకాన్ని జాతీయ చిహ్నంని గౌరవించాలన్నారు.ప్రతి ఒక్కరూ దేశ స్వతంత్ర సాధన కోసం పాటుపడిన మహానుభావులను ఆదర్శంగా తీసుకుని భారతదేశ సంపదను,దేశ ఆర్థిక పురోభివృద్ధికి సహకరించాలన్నారు. ఈకార్యక్రమంలో రెవిన్‌ఇన్స్పెక్టర్ వెంకటనరేష్, వీఆర్వోలు,వీఆర్ఏలు సిబ్బంది పాల్గొన్నారు.

## బేవరేజ్ హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలి




**సామర్లకోట,మేజర్‌న్యూస్ :** సామర్లకోట బేవరేజ్ అమాలిస్ యూనియన్ ఏడవ మహాసభ స్థానిక డిపో యందు బుర్రె ఆదినారాయణ అధ్యక్షన నిర్వహించడం జరిగింది ఈ మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులు పట్ల నిరక్కసుగా వ్యవహరిస్తాయని అన్నారు ప్రస్తుత నిత్యావసరదారులు పెరుగుతున్నప్పటికీ అమాలి కూలి రేట్లు పెరగటం లేదని అన్నారు కేంద్రప్రభుత్వం గానీ రాష్ట్ర ప్రభుత్వం గానీ కార్మికులపట్ల పనిచేయకుండా కార్పోర్టులకు పనిచేస్తున్నాయన్నారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర చట్టం చేస్తానని ఎన్నికల మ్యాన్ పోస్టులో చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చి యున్నాడని అన్నారు ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు కావస్తున్నప్పటికీ దాన్ని ఊసే లేదని అన్నారు అటు కేరళ రాష్ట్రంలో గాని ఇటు చైనా దేశంలో గాని ప్రభుత్వాలు కార్మికులకు కనీస వేతనాలు అమలు చేస్తున్నాయని అన్నారు మనదేశంలో బిజెపి ప్రభుత్వం 33 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లాగా మార్చి కార్మికులకు అన్యాయం చేసే విధంగా చట్టాల్ని తీసుకొస్తుందని అన్నారు దీనివలన అనేక కార్మికులు రోడ్డని పడే పరిస్థితి ఉందన్నారు. మన హక్కులను కాపాడుకునేందుకు కార్మికులంతా బెవరేజ్ హమాలీ రాష్ట్ర కార్యదర్శి వి. కొండలరావు మాట్లాడుతూ హమాలీలను నాల్గోవ తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, పి. ఎఫ్.ఇ.ఎస్.ఐ ప్రభుత్వం ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని స్థానిక డిపో దగ్గర విశ్రాంతి గదులు, సైకిల్ షెడ్లు కనీస సౌకర్యాలు కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా విశ్వనాధుల అప్పలరాజు,ఉపాధ్యక్షులుగా బుర్రె ఆదినారాయణ ప్రధాన కార్యదర్శిగా అమలు కంటి సోమేశ్ సహాయ కార్యదర్శిగా బైరెత్తి సత్యనారాయణ, కోశాధికారిగా నక్కా నాగేశ్వరరావు. కమిటి సభ్యులు గా వై. శ్రీనివాస్, యు. సతీష్, బొడ్డు వెంకటేష్, బిక్కిన శ్రీనివాస్, వెన్నెల గోవిందు, పెంకే ఏడుకొండలు ఎన్ను కొవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాళం శివ, పప్పల సత్తిబాబు,కె. దుర్గాప్రసాద్, అమలకంటి దుర్గాప్రసాద్ అధిక సంఖ్యలో హమాలీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరునికి స్వేచ్ఛాయుతమైన జీవనాన్ని ఇవ్వాలన్న సంకల్పంతో రాజ్యాంగ రచన

**– జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్**






**అమలాపురం,మేజర్‌న్యూస్ :** స్వేచ్ఛా భారతంలోని ప్రతి పౌరునికి స్వేచ్ఛాయుతమైన జీవనాన్నివ్వాలన్న సంకల్పంతో రాజ్యాంగ రచన జరిగిందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. ఆదివారం స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా ప్రాంగణం నందు 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను జిల్లా యంత్రం ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యానికి పూర్వం ఉన్న బ్రిటీషు రాజ్యాంగం లోపభూయిష్టంగా ఉందన్న నేతల అభిప్రాయం మరియు స్వాతంత్ర్య సముపార్జన అనంతరం మన దేశానికి పటిష్టమైన రాజ్యాంగం ఉండాలని సంకల్పంతో నూతన రాజ్యాంగ రచనకు సన్నాహాలు ప్రారంభించి, భారత ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, స్వేచ్ఛా, హక్కులు, మౌళిక సదుపాయాలు తదితరాలను దృష్టిలో ఉంచుకుని భారత రాజ్యాంగ రచనకు రూపకల్పన చేశారన్నారు. భారత రాజ్యాంగం ద్వారా భార తదేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందన్నారు. శాసనసభల రూపకల్పన తో పాటు కోట్లాదిమంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింబించేలా అతి పెద్ద రాజ్యాంగాన్ని లిఖిం చారన్నారు. రాజ్యాంగం అంటే దేశానికి ప్రజలకు ప్రభుత్వానికి దిక్సూచి, మరియు కరదీపికలాంటిదన్నారు.భారతదేశంలో అధికారానికి ప్రజలే మూలాధారమన్నారు.ప్రజలందరికీ ప్రాథమిక హక్కులతో పాటుగా ఆర్థిక సామాజిక రాజకీయ న్యాయం చేకూరుతుందన్నారు.తొలుతగా బాలయోగి క్రీడా ప్రాంగణం నందు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సాయుధ దళాల పేరేడ్ గౌరవ వందనం స్వీకరించారు సాయుధ పోలీస్, ఎన్.సి.సి క్యాడెట్ల సాంప్ర దాయ కవాతు గౌరవ వందనాన్ని ఆయన స్వీకరించారు. తదుపరి జిల్లా అభివృద్ధి మరియు సంక్షేమంపై ప్రగతి సందేశాన్ని వివరించారు. తదుపరి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతి ప్రదర్శనలు విశేషంగా ఆహుతులందరినీ అలరించాయి. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలలో డాగ్ శాండీ, డాగ్ స్పైడర్ షోలలో డబ్బులు గౌరవ అతిథులను నమస్కరించి చేసిన విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సాంస్కృతి కార్యక్రమాలైన గేయ నృత్య రూపక, రోప్ మాల్కం ప్రదర్శనలలో గుడిమెల్లంక జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థుల రోప్ మాల్కం ప్రదర్శనకు ప్రథమ స్థానం, దేశం మనదే గేయ నృత్య రూప కానికి శ్రేయ దివ్యాం గుల పాఠశాలకు ద్వితీయ స్థానం లభించగా జడ్పీహెచ్ఎస్ పి.గన్నవరం విద్యార్థులకు ఇదే మన భారతం గేయ నృత్య ప్రదర్శనకు తృతీయ స్థానం లభించింది. సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొన్న మిగిలిన టీములకు ప్రోత్సాహక బహుమతులను బహుకరించారు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమా లకు సంబంధించి వివిధ ప్రభుత్వ శాఖల శకటాలను ప్రదర్శించగా శకటాల ప్రద ర్శనలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థకు ప్రథమ స్థానం, జిల్లా నీటి యాజ మాన్య సంస్థ శకటానికి ద్వితీయ స్థానం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఉద్యాన శాఖ సంయుక్త శకటానికి తృతీయ స్థానం లభించింది. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 305 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు బహుకరించారు. భారత రాజ్యాంగంపై ఇటీవల నిర్వహించిన క్విజ్ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్లమెంట్ సభ్యులు గంటి హరీష్ మాధుర్, జిల్లా జాయింట్ కలెక్టర్, టి.నిషాంతి, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, అడ్మిన్ ఎస్పీ ప్రసాద్, డిఆర్ఓ రాజకుమారి, ఆర్డీవోలు కే మాధవి, పి.శ్రీకర్, డి.అఖిల, జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, ప్రముఖ వ్యాఖ్యాత జి.వి.ఎస్.సుబ్రహ్మణ్యం, వికాస జిల్లా మేనేజర్ జీ.రమేష్, వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకలలో పాల్గొన్న కమీషనర్, ఎంపిడిఓ



పెద్దాపురం, మేజర్ న్యూస్ : పెద్దాపురం పురపాలక సంఘంలో 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ ఛైర్ పర్సన్ బొడ్డుతులసి మంగతాయారు, వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్‌లు పాల్గొని మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. దీనికి ముందుగా డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. దీనిలో భాగంగా పెద్దాపురం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ డి.శ్రీలలిత గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెంకే సత్యవతి, జడ్పిటిసి గవరసాన సూరిబాబు, ఎంపిటిసిలు, ఏఓ సత్యనారాయణమూర్తి, డివైఇఓ ఈరంకి ప్రభాకరశర్మ, పంచాయతీ సెక్రటరీలు, ఎన్ఆర్ఇజిఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## కలక్టరేట్‌లో జాతీయ పతాకాన్ని ఎగరవేసిన జాయింట్ కలెక్టర్

రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా ఆదివారం ఉదయం స్థానిక జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెసి చిన్న రాముడు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం 1950 జనవరి 26 న అందుబాటులోనికి తీసుకుని రావడం జరిగిందని, తద్వారా మనకు స్వచ్ఛగా జీవించేలా పౌర హక్కుల ప్రసాదించడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరిలో జాతీయ స్ఫూర్తి నింపేలా ప్రతి ఏడాది వేడుకగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం జరుగుతోందనీ అన్నారు. తొలుత జెసి పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు.తదుపరి విద్యార్థులతో కలిసి గ్రూప్ ఫోటో తీసుకోవడం జరిగింది.అనంతరం జాతిపిత మహాత్మా గాంధీ,రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సాంఘిక సంక్షేమ వసతి గృహం బాలికలతో కలిసి వేడుకల్లో జెసి పాల్గొన్నారు.ఈకార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి టి సీతారామ మూర్తి, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు, జిల్లా సర్వే అధికారి బి.లక్ష్మీనారాయణ, కలక్టరేట్ ఏవో ఆలీ,పాల్గొన్నారు.

## ఉత్తమ ఉద్యోగ అవార్డు అందుకున్న ఎంపీడీవో



**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్న ఆత్రేయపురం ఎంపీడీవో వెంకట్ రామన్ ఉత్తమ ఉద్యోగ అవార్డుకు ఎంపికయ్యారు. ఆయన ఆదివారం జిల్లాలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్,ఎంపీ హరీష్ మాధుర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు,జిల్లా ప్రాజెక్టు కమిటీ ఉపాధ్యక్షులు కరుటూరి నరసింహారావు, మండల టిడిపి మాజీ అధ్యక్షులు ముల్లపూడి భాస్కరరావు, తాసిల్దార్ రాజేశ్వరరావు, ఎంఈఓలు పివి ప్రసాద్‌రావు, పచ్చ సాహెబ్, ఎంపీటీసీలు, గ్రామ సర్పంచులు, ప్రజా ప్రతినిధులు తదితరులు అభినందించారు.

## ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా ఎన్.కనకారావు



పిఠాపురం,మేజర్‌న్యూస్ : ఉత్తమ మున్సిపల్ కమిషనర్‌గా పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావు ఎంపికయ్యారు. 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా... కాకినాడ జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ చేతుల మీదుగా ఉత్తమ మున్సిపల్ కమిషనర్ అవార్డును అందుకున్నారు. పిఠాపురం మున్సిపల్ కమిషనర్ నామ కనకారావుకు ఉత్తమ కమిషనర్‌గా అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. పట్టణ ప్రజలు పుర ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా శుభాకాంక్షలు తెలియజేశారు.

# జెఎన్‌టీయుకెలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు







కాకినాడ, మేజర్ న్యూస్ : జెఎన్‌టియుకె విశ్వవిద్యాలయ ప్రాంగణంలో ఆదివారం ఉదయం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ ఎన్‌సిసి క్యాడెట్‌ల నుండి గౌరవ వందనం స్వీకరించారు. జెఎన్‌టియుకె పరిధిలోని అన్ని జిల్లాల నుండి అనుబంధ కళాశాలల విద్యార్థులు ఈ వేడుకలకు హాజరై మార్చ్‌పాస్ట్ నిర్వహించారు. ఈ నేపథ్యంలో ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కెవిఎస్‌జి.మురళీకృష్ణ మాట్లాడుతూ నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యాన్ని ఒదించడానికి స్వాతంత్ర్య సమరయోధుల త్యాగఫలితం కారణమన్నారు. స్వాతంత్ర్యం మరియు స్వేచ్ఛ కంటే విలువైనది ఏదీ లేదని, భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి అద్భుతమైన ఉదాహరణ అని పేర్కొన్నారు. వైవిధ్యమే భారతదేశం బలమని కార్ల్ మార్క్స్ చెప్పిన మాటలను గుర్తుచేశారు. ప్రపంచంలోని 194 దేశాలలో వైవిధ్యంతో కూడిన అంశాలైన ఆచార వ్యవహారాలు, భాషలు, మతాలు తదితర అంశాలలో భారతదేశం 6వ ర్యాంకులో ఉందన్నారు. విద్యార్థులు ముఖ్యంగా చదువుతో పాటు సంగీతం, సాహిత్యంపై రోజు 45 నిమిషాలపాటు సాధన చేస్తే బలమైన భారతదేశంగా అవతరిస్తుందన్నారు. ప్రపంచ సంక్షేమానికి భారతదేశం బలమైన పునాదులు వేస్తోందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం వంటి దేశభక్తి కార్యక్రమాలకు క్రమం తప్పకుండా ప్రతీ ఒక్కరు హాజరు కావాలని ఆయన ఆకాంక్షించారు. విద్యార్థి దశ నుండే ధూమపానం, మద్యం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉంటారో వారికి ఉజ్వలమైన భవిష్యత్తు ఏర్పడుతుందని, తద్వారా ప్రపంచం మొత్తం భారతదేశం వైపు చూస్తుందన్నారు. మన దేశంలోని యువతకు ఇప్పుడున్న ఉన్న అపార అవకాశాలు మరే దేశంలోనూ లేవని, ఆ అవకాశాలను అందిపుచ్చుకుని సమాజాభివృద్ధికి తమ వంతు తోడ్పాటు నందించాలన్నారు. విద్యార్థులు ముఖ్యంగా రోజూ వ్యాయామాలు, క్రీడల్లో పాల్గొనాలని, తద్వారా వారు బలమైన వ్యక్తిగా మార్పు చెందుతారన్నారు. ప్రతీ విషయం నుంచి మనం నేర్చుకునే ఒదుకు ప్రయత్నం చేసినపుడే విజయం సొంతమవుతుందన్నారు. తరగతి గదిలో మనకు విద్యాపరంగా తెలియని విషయాలను చెబుతారో వారే నిజమైన స్నేహితులు అన్నారు. ఎస్ఎడి (స్మోకింగ్, ఆల్కహాల్, డ్రగ్స్)కి దూరమైతేనే జాయ్ (ఆనందం) కలకాలముంటుందన్నారు. జెఎన్‌టియుకెలో స్మోక్ డిటెక్టర్, ఆల్కహాల్ డిటెక్టర్‌లతో కూడా ఒక డ్రోన్‌ను అభివృద్ధి చేస్తున్నామని, దీని ద్వారా చెడు వ్యసనాలను నిరోధించేందుకు వీలు కలుగుతుందన్నారు. దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారి నాయకత్వ లక్షణాలకి ప్రతిరూపమని, ఆయన సారథ్యంలో భారతదేశం అభివృద్ధిపథంలో పయనిస్తుందని, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆశయాలకు అనుగుణంగా మనమందరం రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు, దేశభక్తి గేయాలతో ఆహూతులను అలరించారు. ఈ కార్యక్రమానికి యూనివర్శిటీ స్పోర్ట్స్ కౌన్సిల్ సెక్రటరీ డా.జి.శ్యామ్ కుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ప్రొ.కె.వి.రమణ, ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్రనాథ్, ఓఎస్‌డి ప్రొ.డి.కోటేశ్వరరావు, డైరెక్టర్‌లు, యుసిఇకె ప్రిన్సిపాల్, వైస్ ప్రిన్సిపాల్స్, మాజీ ఉపకులపతులు, విభాగాధిపతులు, అధ్యాపకులు, టీచింగ్ మరియు నాన్ టీచింగ్ సిబ్బంది, ఎన్‌సిసి క్యాడెట్‌లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలల విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

### ధవళేశ్వరం ఎస్ఐ హరిబాబుకు ప్రశంస పత్రం..



**ధవళేశ్వరం,మేజర్‌న్యూస్:** ఆర్ట్స్ కాలేజీలో జరిగినటువంటి గణతంత్ర దినోత్సవ ఉత్సవాల్లో భాగంగా ధవళేశ్వరం పోలీస్ స్టేషన్ ఎస్ఐ హరిబాబుకు కలెక్టర్ ప్రశాంతి మరియు ఎస్పీ నరసింహ కిషోర్ చేతుల మీద ప్రశంస పత్రం తీసుకున్నారు. ఈసందర్భంగా సిబ్బంది మరియు స్నేహితులు అభినందనలు తెలిపారు.

## పెరవలి ఎంపీడీవో ఆఫీసులో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెరవలి,మేజర్‌న్యూస్ :** మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జనవరి 26వ తేదీ ఆదివారం 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెరవలి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ సిహెచ్ వెంకట రమణ చేతుల మీదగా జెండా వందన కార్యక్రమం ఘనంగా నిర్వహించడ మైనది. ఈ కార్యక్రమానికి కాకరపర్రు ఎంపీటీసీ గుడాల రంగారావు, పెరవలి ఎంపిటిసి రాపాక ప్రమీల, పెరవలి సర్పంచ్ గంగోలి సీతమ్మ, ఏఈ ఆర్డబ్ల్యూఎస్ సాయికుమార్, ఎంఈఓ 2 సూరజాన్, పంచాయతీరాజ్ వర్క ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మండల ప్రజాపరిషత్ మినిస్ట్రీయల్ సిబ్బంది అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఘంటా శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్ కేవన్ శంకర్, జూనియర్ అసిస్టెంట్ సిహెచ్ఎస్ సాయిశ్రీనివాస్,ఎంజిఎన్ఆర్జిఎస్ సిబ్బంది, హౌసింగ్ సిబ్బంది, ఐసిడిఎస్ సిబ్బంది, డ్వాక్రా సిబ్బంది పాల్గొన్నారు.

## ఉసులుమర్రు సచివాలయం వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు



**పెరవలి,మేజర్‌న్యూస్:** ఉసులుమర్రు గ్రామంలో సచివాలయం వద్ద జనవరి 26వ తేదీ ఆదివారం గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వార్తలు మాట్లా డుతూ పటిష్టమైన ప్రజాస్వామ్య దేశంగా భారతదేశాన్ని నిలబెట్టిన రాజ్యాంగం అమలుకు వచ్చి 76 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ఈ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామనాయకులుసచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఓణీ వేడుక



ఆత్రేయపురం, మేజర్‌న్యూస్ : ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు సోదరుడు ఎన్నారై రామ బద్రిరాజు కుమార్తె దీక్షిత ప్రణయ్ ఓణీ వేడుక ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. మండలంలోని గ్రామాలకు చెందిన నాయకులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు హాజరై దీక్షిత ప్రణయ్ ని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ప్రముఖులు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం, యువ నాయకులు బండారు సంజీవ్, నాయకులు ఆకుల రామకృష్ణ, కె.వి సత్యనారాయణ రెడ్డి, ముళ్ళపూడి భాస్కరరావు, కరుటూరి నరసింహారావు, రాకేష్ వర్మ, జజ్జవరపు హరిబాబు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మండల స్థాయి నాయకులు పాల్గొని దీక్షిత ప్రణయ్ ని ఆశీర్వదించారు.

### ఆఫీస్ సబార్డినేట్ జే.తిరుమలరావుకు అవార్డు



కాకినాడ, మేజర్ న్యూస్ : 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో జరిగిన వేడుకల్లో ఆఫీస్ సబార్డినేట్ జే.తిరుమలరావు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ లావణ్య కుమారి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

## అసిస్టెంట్ మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్‌కు ప్రశంసా పత్రం

**చింతూరు, మేజర్ న్యూస్ :** చింతూరులో గత 2 సంవత్సరాలుగా రవాణాశాఖలో పనిచేస్తున్న వడ్లమూడి వీర వెంకట సత్య నారాయణ చౌదరికి రిపబ్లిక్ డే సందర్భంగా ప్రశంశా పత్రాన్ని చింతూరు ఐటిడిఎ పిఓ అపూర్వ భరత్ ఆదివారం అందజేశారు. ప్రభుత్వం తరపున స్థానిక ఎపి ఆర్ స్కూల్ గ్రౌండ్‌లో రిపబ్లిక్ డే ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.
అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉత్తమ సేవలను కొనియాడారు. ప్రజలకు అధికారులు సేవలందించినందుకుగాను వారికి ప్రశంసా పత్రాలను అందజేశారు.

### సమాచారశాఖ సిబ్బందికి ఉత్తమ ప్రశంసా పత్రాలు





**కాకినాడ,మేజర్‌న్యూస్ :** విధులలో ఉత్తమ సేవలందించిన సమాచార పౌర సంబంధాలశాఖ సిబ్బందికి కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ప్రశంసా పత్రాలు అందించారు. 76వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా స్థానిక పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఆదివారం జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కాకినాడ కార్యాలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్‌గా విధులు నిర్వహిస్తున్న సి.బాబురావు, ఆఫీస్ సభార్డినేట్ జె. సతీష్ బాబు లకు ఉత్తమ సేవలకు గాను జిల్లా కలెక్టర్ చేతులమీదుగా ప్రశంస పత్రాలు అందుకున్నారు. వీరికి సమాచార పౌర సంబంధాల శాఖ డీడీ డి.నాగార్జున, డీఎల్పీఆర్వో పి.రవి ఇతర కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## నిరుద్యోగుల పాలిట వరం

**– ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న వికాసా పీడీ లచ్చారావు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వికాస కార్యాలయం ఇప్పటికే ఇతర ప్రభుత్వేతర సంస్థలతో కూడా భాగస్వామిగా ఉండి, వెనుకబడిన వర్గాల మహిళలు, బాలికల అవసరాలను తీర్చింది. ఇటువంటి కార్యక్రమాలతో లక్షలాది మందికి ఉపాధిని కల్పిస్తోంది. యువతకు ఉపాధి ధ్యేయంగా ప్రత్యేకంగా రూపొందించిన వికాస కార్యాలయం ద్వారా జిల్లాల వారీగా పదవ తరగతి మొదలకొని ఆపై చదువులు చదివి.. ఉద్యోగం కోసం ఎదురు చూసేవారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. ప్రతి నియోజకవర్గాల్లో ఉద్యోగ మేళాలో నిర్వహిస్తూ కొన్ని వందల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తోంది. భారతగణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని జిల్లా స్థాయిలో ఉత్తమ సేవా పురస్కారానికి ఎంపికైన వికాస పీడీ లచ్చారావు ఎన్నో కంపెనీస్ నుంచి ఎంతోమందికి ఉద్యోగ అవకాశాలు కల్పించి మంచి పేరు తెచ్చుకున్నారు. వారికి ఇలాంటి అనేక అవార్డ్స్ రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారు.

### బుర్రకథ కళాకారుడు మిరియాల అప్పారావుకు పద్మశ్రీ అవార్డు వరించడం కోనసీమకు గర్వకారణం

**– మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పద్మశ్రీ అవార్డు కొత్తపేట నియోజకవర్గంలో రావులపాలెంకు చెందిన మిరియాల అప్పారావుని వరించడం మాకు, మా ప్రాంత ప్రజలకు గర్వకారణం అని మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. రావులపాలెంలోని మిరియాల అప్పారావు ఇంటి వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి చిర్ల జగ్గిరెడ్డి మరియు స్థానిక నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశ్రీ అవార్డు ఆయనను వరించేటప్పటికీ ఆయన మన మధ్య లేకపోవడం చాలా బాధాకరం అని ఆయన కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలియచేస్తున్నాను అని అన్నారు. గతంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఆయనకు వైయస్సార్ అచీవ్మెంట్ అవార్డు ఇచ్చి వైయస్సార్ కాంస్య విగ్రహం ఇచ్చి అప్పారావుని మొట్టమొదటిగా గుర్తించడం జరిగింది అన్నారు. ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ మేము తోడుగా ఉంటాం అని అలాగే ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నాను అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు





కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ : భారత 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఆదివారం కాకినాడ రూరల్ మండలంలో ఘనంగా నిర్వహించారు. రమణయ్యపేటలో ఉన్న ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ పసుపులేటి సతీష్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు లో భాగంగా జెండా వందనం చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కార్యాలయంలో ఉన్న జాతీయ నేతలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ కార్యాలయంలలో మువ్వన్నెల జెండా రెప రెప లాడింది. సర్పవరం పోలీస్ స్టేషన్, రూరల్ స్టేషన్‌లలో ఘనంగా నిర్వహించారు. సచివాలయం1లో....రెండు సంవత్సరాల 18 నెలల 11 రోజులు పాటు శ్రమించి బాబాసాహెబ్ అంబేద్కర్ నాయకత్వంలో రాజ్యాంగాన్ని రచించారని మాజీ సర్పంచ్ అడబాల రత్న ప్రసాద్‌రావు, ఐదవ సచివాలయ కార్యదర్శి సత్య శిరీషాలు తెలిపారు. కాకినాడ రూరల్ మండలం రమణయ్యపేట గ్రామం ఐదవ సచివాలయం పరిధిలో 76వగణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా వందనం నిర్వహించి అనంతరం సిబ్బందికి వచ్చిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో భారతదేశం ప్రపంచ దేశాల్లో అభివృద్ధి చెందుతున్న దేశంగా మూడో స్థానంలో ఉందని మరింత ముందుకు ఎదుగుతుందని వారు తెలిపారు. ఈరోజు మన భారతదేశం అభివృద్ధి చెందుతుందంటే దానికి మూలం రాజ్యాంగం అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రాయడు అనిల్,కూటమి నాయకులు మాచవరపు సత్యనారాయణ, సత్తిబాబు, ఓరుగంటి సూరిబాబు, గిడుదూరి శ్రీను, సందీప్, చింతలపూడి సూర్యనారాయణ సాంబమూర్తి సచివాలయ సిబ్బంది స్వాతి, లావణ్య ,మహిళా పోలీస్ జ్యోతి, ఏఎన్ఎం శాంతి, వీఆర్వో భవాని తదితరులు పాల్గొన్నారు.

### కులవృత్తినే జీవనోపాధిగా చేసుకొని జీవిస్తున్న రజకులకు గంగమ్మ తల్లి ఆశీస్సులు ఉంటాయి

**గౌతమి రజక జన సేవా సంఘం అధ్యక్షులు కోటీ చుక్కల సత్యనారాయణ**



**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** కులవృత్తినే జీవనోపాధిగా చేసుకొని జీవిస్తున్న రజకులకు గంగమ్మ తల్లి ఆశీస్సులు నిరంతరం ఉండాలని ప్రతి ఏటా బల్లల పండుగ నిర్వహించడం జరుగుతుందని గౌతమి రజక జన సేవా సంఘం అధ్యక్షులు కోటీ చుక్కల సత్యనారాయణ అన్నారు. ఆదివారం బల్లల పండుగ సందర్భంగా కొవ్వూరు పట్టణంలోని గౌతమి రజక జన సేవా సంఘం కుటుంబ సభ్యులు బల్లల పండుగను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. గరగ నృత్యాలతో తీన్మార్ డప్పులతో రజక కుటుంబ సభ్యులు సంతోషాల మధ్య ఊరేగింపుగా గోదావరి నదిని చేరుకొని బల్లలకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌతమి రజకజన సేవా సంఘం ఉపాధ్యక్షులు వేల్పూరి శ్రీనివాసరావు, సెక్రటరీ పొన్నాడ శ్రీనివాస్, జనరల్ సెక్రెటరీ కోటి చుక్కల నాగేశ్వరరావు, ట్రెజరర్ గంటి రవి కిరణ్, చీపురుపల్లి శ్రీనివాసరావు, మావుదూరి అబ్బులు రజక కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అలాగేనిత్యం గంగమ్మ ఒడిలో కుల వృత్తిని చేసుకుంటూ జీవిస్తున్న రజకులకు ఎటువంటి ప్రమాదంలో సంభవించకుండా చల్లని తల్లి గంగమ్మ ఆశీస్సులు నిత్యం ఉండాలని బల్లల పండుగ జరుపుకోవడం జరుగుతుందని శ్రీ గౌతమి రజక సేవా సంఘం అధ్యక్షులు పత్తిపాటి నాగేశ్వరరావు అన్నారు. ఆదివారం కొవ్వూరు పట్టణంలోని శ్రీ గౌతమి రజక సేవా సంఘం ఆధ్వర్యంలో బల్లలపండుగను ఘనంగా నిర్వహించారు. రజక కుటుంబ సభ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని ఆనందంగా జరుపుకున్నారు. గోదావరి నది తీరాన ఉన్న బల్ల లకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీగౌతమి రజక సేవా సంఘం సెక్రెటరీ ముక్కాముల శీను, చాగంటి వెంకటేశ్వరరావు, కే.రమణ, చాగంటి శివ, పేకెట్ సతీష్, ఎం. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**– రెపరెపలాడిన మువ్వెన్నల జెండా**

**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్ :** మండలంలో 76వ గణతంత్ర దినోత్సవవేడుకలు అధికారులు ఘనంగా నిర్వహించారు. రిపబ్లిక్‌డేని పరిష్కరించుకొని ఆదివారం ప్రభుత్వ కార్యాలయాలు,పాఠశాలలు,గ్రామ సచివాలయాల వద్ద అధికారులు పతాక ఆవిష్కరణ చేశారు. మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో యాదగిరే శ్వరరావు, జిసిసి కార్యాలయం వద్ద మేనేజర్ విజయలక్ష్మి, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం వద్ద రేంజ్ అధికారి గుమ్మడి ఉషారాణి, సర్కిల్ కార్యాలయం వద్ద సిఐ ఎన్ సన్యాసి నాయుడు, గురుకుల పాఠశాల వద్ద ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, ఏకలవ్య మోడల్ పాఠశాల వద్ద ప్రిన్సిపాల్ కృష్ణారావు, స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు హెచ్ఎం గోపాలకృష్ణ, బోర్నగూడెం ఆశ్రమ పాఠశాల వద్ద హెచ్ ఎం రమేష్, జడ్డంగిఆశ్రమపాఠశాల వద్ద హెచ్ఎం శైలజ, సింగం పల్లి ఆశ్రమం పాఠశాల వద్ద హెచ్ఎం సుబ్రహ్మణ్యేశ్వరి, అమీనాబాద్ ఆశ్రమ పాఠశాల వద్ద హెచ్ఎం ప్రమీల రాణి,రాజవొమ్మంగి బాలికల ఆశ్రమ పాఠశాల వద్ద హెచ్ఎం నాగ సుశీల, బాలుర ఆశ్రమపాఠశాల వద్ద ఎం. రాజా దిన్ కర్ పతాకా ఆవిష్కర్ణ గావించారు. అలానే గ్రామ సచివాలయం వద్ద పంచాయతీ కార్యదర్శిలు పతాక ఆవిష్కరణ చేశారు. మన దేశం కోసం అనేక మంది త్యాగమూర్తులు ప్రాణాలు అర్పించి 1947 ఆగస్టు 15 పూర్తి స్వాతంత్రం తీసుకు రావడం జరిగిందని అధికారులు, ప్రజా ప్రతినిధులు వివరించారు. అలానే 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పూర్తి స్థాయిలో అమలులోకి వచ్చిందన్నారు. మన దేశ ప్రజలందరికీ సమాన హక్కులు కల్పించి స్వేచ్ఛాయతవాతావరణంలో జీవించే విధంగా రాజ్యాంగం అమలు చేయబడిందన్నారు. బడుగు బలహీన వర్గాల కోసం రిజర్వేషన్ అమలు చేశారన్నారు. ఎంపీపి గోము వెంకటలక్ష్మి, జడ్పిడిసి వడుగుల జ్యోతి,ఎంపిటీసీ లు కనిగిరి గంగా దుర్గ, నల్లా సత్యనారాయణ, ఎంఈఓ సూరయ్య రెడ్డి, ఏపీఎం రామాంజనేయులు, దాట్ల వెంకటేశ్వరరాజు, కనిగిరి వీరబాబు, చిల్లా శ్రీనివాసు, సి ఆర్ పి శ్రీను, కార్యాలయాల సిబ్బంది,పలు పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

## జిజిహెచ్ ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ ఎం.పి.ఆర్ విఠల్‌కు రెండు అవార్డులు



కాకినాడ, మేజర్ న్యూస్ : కాకినాడ ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ఆర్థోపెడిక్ విభాగాదిపతి, డిప్యూటీ సూపరింటేండెంట్ డాక్టర్ ఎం.పి.ఆర్.విఠల్ కు భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రెండు అవార్ధులను కైవసం చేసుకున్నారు. ఆదివారం జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన రిపబ్లిక్ వేడుకల్లో ప్రభుత్వ సామాన్య ఆసుపత్రి ఎముకలు విభాగంలో అందిస్తున్న సేవలకు గాను డాక్టర్ ఎం.పి.ఆర్. విఠల్ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి చేతులు మీదుగా ఉత్తమ వైద్యునిగా ప్రశంసా పత్రం అందుకున్నారు. అలాగే రంగరాయ మెడికల్ కళాశాలలో నిర్వహించిన ఘనతంత్ర వేడుకల్లో ఆర్. ఎం. సి ప్రిన్సిపాల్, డి. ఎం. ఈ డాక్టర్ డి.వి.ఎల్.నరసింహం చేతుల మీదుగా ఉత్తమ విబాగాధిపతిగా మరో ప్రశంసా పత్రాన్ని డాక్టర్ ఎం.పి.ఆర్.విఠల్ స్వీకరించారు. డాక్టర్ విఠల్ రెండు అవార్ధులను కైవసం చేసుకోవడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తూ అంకితభావం, ఆదర్శవంతమైన సేవలు అందిస్తున్న డాక్టర్ విఠల్ కు సమచితమైన గుర్తింపు దక్కడం ప్రతిభను ప్రోత్సహించడమేనని పేర్కొన్నారు.